మన
# క్రాంతి
KR TV
ఇది వాస్తవ పత్రిక...

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి: 02 సంచిక 111 | బుధవారం 08 ఏప్రిల్ 2026 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు: 8 వెల: 3 రూ/-

## నేటి మాట

ఒక్క క్షణం ఓపికతో ఉంటే చాలు..
కొండంత ప్రమాదాన్ని సైతం ఆపొచ్చు.
కానీ అదే ఒక్క క్షణం ఓపిక లేకుంటే మీ
లైఫ్ మొత్తం నాశనం అవుతుంది.



-స్వామి వివేకానంద

## సమ్మెకు ముగింపు

### పునఃప్రారంభం కానున్న ఎన్టీఆర్ వైద్యసేవ


ప్రభుత్వ హామీతో నిర్ణయం

1000 కోట్ల బకాయిల చెల్లింపు భరోసా

10 రోజుల్లో చెల్లింపుల గడువు

మాట తప్పితే మళ్లీ సమ్మె హెచ్చరిక

చర్చల వివరాలు అధికారికంగా పంపిణీ




2 లో

## కుక్కల దాడిలో చిరుత మృతి


### నీటి కోసం వచ్చి ప్రాణాలు కోల్పోయిన వన్యప్రాణి!

కడప జిల్లాలో విషాద ఘటన

మూకుమ్మడిగా దాడి చేసిన ఊర కుక్కలు

తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి

ఘటనపై అటవీశాఖ దర్యాప్తు



2 లో

## విజయన్ మరో మోదీలా వ్యవహరిస్తుండు

### సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

చర్చకు సిద్ధమని సీఎం సవాల్

రోల్ మోడల్‌పై ప్రశ్నలు

మోదీ తరహా పాలన అంటూ ఆరోపణ

అవినీతి కేసులపై కేంద్రం రక్షణ ఆరోపణ

ఇండియా కూటమిలో వాగ్వాదం



2 లో

## ఎయిరిండియాకు షాక్

### సీఈవో క్యాంప్‌బెల్ విల్సన్ రాజీనామా!


పదవీకాలం ముగియక ముందే తప్పుకోడం

సెప్టెంబర్ 2026 వరకు కొనసాగింపు

వ్యక్తిగత కారణాలే రాజీనామాకు కారణం

'విహాన్.ఏఐ'తో సంస్థకు కొత్త దిశ

కొత్త సీఈవో కోసం టాటా గ్రూప్ వెతుకులాట



2 లో

# లష్కరే తోయిబా అంతర్రాష్ట్ర ముఠా గుట్టురట్టు

## ఇద్దరు పాక్ ఉగ్రవాదులు సహా ఐదుగురు అరెస్ట్



2 లో


న్యూస్ డెస్క్, 07 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): దేశంలో ఆపరేషన్ సిందూర్ తర్వాత ఉగ్రవాద కార్యకలాపాల పై భారత ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా జమ్మూ కాశ్మీర్ పోలీసులు ఉగ్రవాద వ్యతిరేక పోరాటంలో మరో భారీ విజయాన్ని సాధించారు. శ్రీనగర్ కేంద్రంగా సాగుతున్న లష్కరే తోయిబా అంతర్రాష్ట్ర ఉగ్రవాద నెట్‌వర్క్‌ను పోలీసులు ఛేదించారు. ఈ ఆపరేషన్‌లో ఇద్దరు పాకిస్థానీ ఉగ్రవాదులతో సహా మొత్తం ఐదుగురిని భద్రతా దళాలు అదుపులోకి తీసుకున్నాయి. కశ్మీర్ లోయలో, దేశంలోని ఇతర ప్రాంతాల్లో భారీ విధ్వంసానికి ఈ ముఠా కుట్ర పన్నినట్లు అధికారులు వెల్లడించారు.

19 ప్రాంతాల్లో ముమ్మర సోదాలు

ఈ ఉగ్రవాద ముఠా కేవలం కాశ్మీర్‌కే పరిమితం కాకుండా రాజస్థాన్, హర్యానా వంటి రాష్ట్రాల్లో కూడా విస్తరించి ఉండటం గమనార్హం. దీనిపై పక్కా సమాచారం అందుకున్న పోలీసులు దేశవ్యాప్తంగా మొత్తం 19 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో భాగంగా ఉగ్రవాద కార్యకలాపాలకు సంబంధించిన కీలక పత్రాలు, డిజిటల్ పరికరాలు, ఇతర నేరపూరిత సామాగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గత నెల (మార్చి 2026) చివర్లో కూడా శ్రీనగర్, గాందర్బల్, షోపియాన్ జిల్లాల్లో ఇటువంటి రిక్రూట్‌మెంట్ మాడ్యూల్స్‌ను పోలీసులు ఛేదించారు.

# కొత్తగా డ్రైవింగ్ లైసెన్స్

## తీసుకోవాలనుకునే వారికి షాక్




2 లో

**న్యూస్ డెస్క్, 07 ఏప్రిల్ (క్రాంతి న్యూస్):** టూవీలర్, ఫోర్ వీలర్ వాహనం ఏదైనా నడపాలంటే డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి. డ్రైవింగ్ వృత్తిని ఎంచుకునే వారు, వాహనాలు నడిపేవారు తప్పకుండా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాల్సిందే. డ్రైవింగ్ లైసెన్స్ కావాలనుకునే వారు ఆర్టీఏలో దరఖాస్తు చేసుకుంటుంటారు. ఆ తర్వాత దరఖాస్తుదారులకు ఎల్‌ఎల్‌ఆర్ టెస్ట్, డ్రైవింగ్ స్కిల్ టెస్ట్ నిర్వహించి అర్హత సాధించిన వారికి శాశ్వత లైసెన్స్ జారీ చేస్తుంటారు.

# మాజీ మంత్రి హరీశ్ రావు హౌస్ అరెస్ట్

## పరిగి పర్యటనకు బ్రేక్!



2 లో

# ఏపీ ప్రయోజనాలు తెలంగాణకు తాకట్టు..!

## రేవంత్‌రెడ్డితో చంద్రబాబు చీకటి ఒప్పందం..



న్యూస్ డెస్క్, 07 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): తిరుపతి డీబీఆర్ కళ్యాణ మండపంలో నిర్వహించిన రాయలసీమ ఎత్తిపోతల పథకం చర్చా గోష్టిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి ఆర్కే రోజా ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాయలసీమ అభివృద్ధిని విస్మరించడంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రాయలసీమకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెన్నుపోటు పొడిచారని ఆరోపించారు. ఎత్తిపోతల పథకానికి రూ.2 వేల కోట్లు ఖర్చు చేయలేని ప్రభుత్వం, అమరావతి పేరుతో రూ.2 లక్షల కోట్లు ఎలా ఖర్చు చేస్తుందని ప్రశ్నించారు. ఇప్పటికే రెండేళ్లలో అమరావతికి రూ.8 వేల కోట్లు ఖర్చు చేశారని, అదే వేగంతో కొనసాగితే ప్రాజెక్ట్ పూర్తి కావడానికి 100 ఏళ్లకుపైగా పడుతుందని విమర్శించారు.

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చీకటి ఒప్పందం చేసుకున్నారని సంచలన ఆరోపణలు చేశారు రోజా.. రాష్ట్ర ప్రయోజనాలను తెలంగాణకు తాకట్టు పెట్టారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాయలసీమ పథకాన్ని నిలిపివేయడం అంటే ఈ ప్రాంత ప్రజల గొంతు కోయడమేఅన్నారు..87 శాతం పూర్తయిన ఎత్తిపోతల ప్రాజెక్ట్‌ను వెంటనే పూర్తి చేస్తే రాయలసీమ సస్యశ్యామలం అవుతుందని.. ఈ అంశంపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి పాదయాత్ర చేపట్టి మహా ఉద్యమంగా మార్చాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి ఆర్కే రోజా..

# ఐదేళ్లలో కనిష్టానికి ఉపాధి హామీ పనులు

## 7 కోట్లకు పడిపోయిన పనిదినాలు!




- కూలీల ఆసక్తి తగ్గుదల
- కొత్త చట్టం ప్రభావం
- గ్రామాల్లో తగ్గిన ఉపాధి
- నిధుల కోతపై ఆందోళన
- రాష్ట్రంపై పెరిగిన భారం
- 100 రోజుల పనిలో తగ్గుదల
- కేంద్ర-రాష్ట్ర గందరగోళం
- ఉపాధి హామీ భవిష్యత్ సందేహం

**న్యూస్ డెస్క్, 07 ఏప్రిల్ (క్రాంతి న్యూస్):** ఉపాధి హామీ స్థానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కొత్త చట్టం కూలీల పనిదినాలపై తీవ్ర ప్రభావం చూపింది. కొత్త చట్టం వస్తున్నదంటూ జరిగిన ప్రచారం, కేంద్రం తీసుకొచ్చిన నిబంధనలతో కూలీ మొత్తం వస్తుందో రాదోననే అనుమానంతో ఉపాధి పనులపై కూలీలు ఆసక్తి చూపలేదనే విషయం గణాంకాలను బట్టి తెలుస్తున్నది. గత ఐదేళ్ల లెక్కలను పరిశీలిస్తే ఈ విషయాలు స్పష్టమవుతున్నాయి. రాష్ట్రంలో 52.21 లక్షల కుటుంబాలకు ఉపాధి హామీ జాబ్ కార్డులు జారీ చేయగా.. ఇందులో 1.06 కోట్ల మంది సభ్యులుగా ఉన్నారు. అయితే 30.44 లక్షల జాబ్ కార్డుదారులు మాత్రమే చురుగ్గా పనుల్లో పాల్గొంటున్నట్లుగా గుర్తించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీకి మొత్తం రూ.3,403 కోట్ల నిధులను వెచ్చించారు.

పల్లెల్లో తగ్గిన పనులు

ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఉపాధి హామీ పథకాన్ని తెలంగాణ సద్వినియోగం చేసుకుంటున్నది. ఓ వైపు కూలీలకు ఉపాధి కల్పిస్తూనే.. అదే సమయంలో మెటీరియల్ కాంపోనెంట్ ద్వారా గ్రామాల్లో పెద్ద ఎత్తున సీసీ రోడ్లను నిర్మించింది. రాష్ట్రంలోని ప్రతి పల్లెలో పెద్ద ఎత్తున సీసీ రోడ్లు ఉండటానికి ప్రధాన కారణం ఈ ఉపాధి హామీ పనులే. వ్యవసాయ పనులు లేని సమయాల్లో ఉపాధి హామీ పనులు కూలీలకు ఎంతగానో ఉపయోగపడ్డాయి. కానీ 2025--26లో మాత్రం 7.26 కోట్ల పనిదినాలు మాత్రమే పూర్తయినట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. 2021-22లో ఇది 14.42 కోట్లు ఉండగా.. గత ఆర్థిక సంవత్సరంలో కూలీలు తీవ్రంగా నష్టపోయినట్లుగా నిపుణులు చెబుతున్నారు.

కేంద్రం షరతులతో ఆందోళన

కేంద్ర ప్రభుత్వం గత కొంత కాలంగా ఉపాధి హామీకి నిధులు తగ్గిస్తూ.. షరతులను పెంచుతూ వచ్చింది. ఈ ఏడాది ఏకంగా చట్టాన్ని మార్చింది. తన వాటాను తగ్గించుకొని రాష్ట్రంపై భారం మోపింది. 40 శాతం నిధులను ఇకపై రాష్ట్రాలు భరించాల్సి ఉంటుంది. దీంతో ఈ పథకం భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారడంతో కూలీలు ఈ పనులకు దూరమయ్యారనే చర్చ జరుగుతున్నది. గత ఐదేండ్ల పనిదినాలను పరిశీలిస్తే 2025-26 ఆర్థిక సంవత్సరంలో సగానికి పైగా పని దినాలు తగ్గినట్లు స్పష్టమవుతున్నది. వంద రోజుల పనిదినాలను పూర్తి చేసిన కుటుంబాల సంఖ్య కూడా గణనీయంగా తగ్గింది. 2024-25లో 92వేల కుటుంబాలు వంద రోజుల పనిదినాలు పూర్తి చేసుకుంటే..

మిగతాది 2 లో

## కాంగ్రెస్ సర్కార్‌వి పిరికిపంద చర్యలు

### బీఆర్ఎస్ నేతల అరెస్టులపై ఆగ్రహం



2 లో

**న్యూస్ డెస్క్, 07 ఏప్రిల్ (క్రాంతి న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం పిరికిపంద చర్యలకు దిగిందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. పరిగి నియోజకవర్గంలో భూముల కోసం పోరాడుతున్న రైతులకు మద్దతుగా వెళ్తున్న బీఆర్ఎస్ నేతలను అక్రమంగా గృహ నిర్బంధం చేయడం, అరెస్టులు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. మాజీ మంత్రులు హరీశ్ రావు, సబితా ఇంద్రా రెడ్డి, అలాగే పలువురు నేతలను అడ్డుకోవడం ద్వారా ప్రభుత్వం తన బలహీనతను బయటపెట్టుకుందని కేటీఆర్ అన్నారు.

## ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో రాజ్ కేసిరెడ్డికి బెయిల్



2 లో

**న్యూస్ డెస్క్, 07 ఏప్రిల్ (క్రాంతి న్యూస్):** ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఏ1 నిందితుడిగా ఉన్న రాజ్ కేసిరెడ్డికి రాష్ట్ర హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది.గత ఏడాది ఏప్రిల్ 25న సిట్ అధికారులు అతన్ని అరెస్ట్ చేయగా, అప్పటి నుంచి జ్యుడీషియల్ కస్టడీలోనే కొనసాగుతున్నాడు.

## మహిళా ఉద్యోగినిపై అత్యాచారం కేసు పోలీసుల రహస్య విచారణ




న్యూస్ డెస్క్, 07 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): పల్నాడు జిల్లా మాచర్లలో సంచలనం సృష్టించిన ప్రభుత్వ మహిళా ఉద్యోగిని అత్యాచారం కేసులో పోలీసులు వేగంగా దర్యాప్తు చేసి, నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని రాజుపాలెంకు చెందిన శ్రీనివాస్‌గా పోలీసులు గుర్తించారు. ఘటన జరిగిన ప్రాంతంలోని సీసీటీవీ కెమెరాలను పరిశీలించిన పోలీసులు, అందులోని ఫుటేజీ ఆధారంగా నిందితుడి కదలికలను ట్రాక్ చేశారు. దీని ద్వారానే శ్రీనివాస్‌ను గుర్తించి, రహస్యంగా అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈ దారుణానికి అతడు ఒంటరిగా పాల్పడ్డాడా లేదా మరెవరైనా సహకరించారా అనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. గత గురువారం మాచర్లలో ఒంటరిగా నివసిస్తున్న ప్రభుత్వ మహిళా ఉద్యోగిని ఇంట్లోకి, మంచి నీళ్ల నెపంతో నిందితుడు ప్రవేశించాడు. కత్తితో బెదిరించి, ఆమె కాళ్లు, చేతులు కట్టేసి అత్యంత పాశవికంగా అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. ప్రస్తుతం బాధితురాలు గుంటూరులోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది.

ప్రభుత్వం, పోలీసుల స్పందన..

ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్రంగా స్పందించారు. నిందితుడిని వెంటనే పట్టుకుని, కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. అదనపు ఎస్పీ నేతృత్వంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, క్లూస్ టీమ్స్ సేకరించిన ఆధారాలతో పోలీసులు కేసును ఛేదించారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని, బాధితురాలికి న్యాయం చేయాలని స్థానికులు, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## ఎయిరిండియాకు షాక్ సీఈవో క్యాంప్‌బెల్ విల్సన్ రాజీనామా!

న్యూస్ డెస్క్, 07 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): ప్రముఖ ప్రఖ్యాత విమానయాన సంస్థ ఎయిరిండియాలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆ సంస్థ సీఈవో, మేనేజింగ్ డైరెక్టర్ క్యాంప్‌బెల్ విల్సన్ తన పదవికి రాజీనామా చేస్తున్నట్లుగా ప్రకటించారు. టాటా గ్రూప్ ఎయిర్ ఇండియాను దక్కించుకున్న తర్వాత సంస్థను గాడిలో పెట్టడంలో కీలక పాత్ర పోషించిన విల్సన్, తన ఐదేళ్ల పదవీ కాలం ముగియక ముందే తప్పుకోవడం విమానయాన రంగంలో చర్చనీయాంశంగా మారింది. అయితే, విల్సన్ రాజీనామా చేసినప్పటికీ, కొత్త సీఈవో బాధ్యతలు స్వీకరించే వరకు విల్సన్ తన విధుల్లో కొనసాగనున్నారు. ఈ మేరకు సెప్టెంబర్ 2026 వరకు ఆయన నోటీసు పీరియడ్‌లో ఉండే అవకాశం ఉంది.

కాగా, 2022లో బాధ్యతలు చేపట్టిన విల్సన్ పదవీ కాలం జూలై 2027 వరకు ఉంది. అయితే, వ్యక్తిగత కారణాల దృష్ట్యా ఏడాదిన్నర ముందే ఆయన తప్పుకుంటున్నట్లుగా సమాచారం. ఎయిరిండియా బోర్డు ఇప్పటికే ఆయన రాజీనామాను ఆమోదించింది. ఎయిరిండియాను ఆధునీకరించడానికి ఆయన 'విహాన్.ఏఐ' అనే ఐదేళ్ల ప్రణాళికను ప్రవేశపెట్టారు. సుమారు 470 కొత్త విమానాల కోసం చారిత్రాత్మక ఒప్పందాలు కుదుర్చుకోవడంలోనూ, విస్తారా విలీన ప్రక్రియలోనూ ఆయన కీలక పాత్ర పోషించారు. రాజీనామాకు అధికారికంగా వ్యక్తిగత కారణాలు అని చెబుతున్నప్పటికీ, గత ఏడాది అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం, సంస్థ ఎదుర్కొంటున్న సాంకేతిక ఇబ్బందుల నేపథ్యంలో బోర్డు కొత్త నాయకత్వం కోసం చూస్తున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. టాటా గ్రూప్ ఇప్పటికే కొత్త సీఈవో కోసం వెతుకులాట ప్రారంభించినట్లుగా తెలుస్తోంది.

## ఐదేళ్లలో కనిష్టానికి ఉపాధి హామీ పనులు 7 కోట్లకు పడిపోయిన పనిదినాలు!

మొదటి పేజీ తరువాయి



2025-26లో 22 వేల కుటుంబాలు మాత్రమే వంద రోజుల పనిదినాలు పూర్తి చేసుకున్నాయి. అయితే ఐదేళ్లతో పోల్చుకుంటే పని దినాల్లో ఎస్టీల శాతం 20 నుంచి 23కు పెరిగింది. అదే సమయంలో ఎస్సీల శాతం తగ్గింది.

అధికారులు కన్‌ఫ్యూజ్

కేంద్రం తీసుకువచ్చిన కొత్త చట్టాన్ని కాదని.. పాత విధానంలో ఏప్రిల్ నెలకు 2.50 కోట్ల పనిదినాలను కేటాయించారు. దీంతో రాష్ట్ర అధికారులకు ఏం చేయాలో అర్థం కావడంలేదు. కొత్త చట్టం ఆమోదం పొందింది అంటూనే మరో వైపు పాత చట్టం ప్రకారం పనిదినాలను కేటాయించడంతో అదే విధంగా పనులను చేసుకుంటూ వెళ్తున్నారు. కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే దానిపై వేచి చూస్తూ ఆ తర్వాత నిర్ణయం తీసుకోవాలని భావిస్తున్నట్లు సమాచారం.

## 3 రాష్ట్రాల్లో ముగిసిన ప్రచారం.. ఎల్లుండే పోలింగ్



న్యూస్ డెస్క్, 07 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): కేరళం, పుదుచ్చేరి, అస్సాంలో ఎన్నికల ప్రచారానికి తెరపడింది. మంగళవారం సాయంత్రం 5 గంటలకు మైకులన్నీ మూగబోయాయి. చివరి రోజున మాత్రం అన్ని పార్టీలు హోరా-హోరీగా ప్రచారం నిర్వహించాయి. ఈ మూడు రాష్ట్రాల్లో గురువారం పోలింగ్ జరగనుంది. ఇందుకోసం ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు చేసింది.

ప్రస్తుతం దేశ వ్యాప్తంగా ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. తొలి విడతలో కేరళం, పుదుచ్చేరి, అస్సాంలో ఏప్రిల్ 9న ఎన్నికలు జరుగుతుండగా.. తమిళనాడులో ఏప్రిల్ 23న జరగనున్నాయి ఇక పశ్చిమ బెంగాల్‌లో అయితే రెండు విడతలుగా ఓటింగ్ జరుగుతోంది. తొలి విడత ఏప్రిల్ 23న జరుగుతుండగా.. రెండో విడత పోలింగ్ మాత్రం ఏప్రిల్ 29న జరుగుతోంది. ఇక ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు మాత్రం మే 4న విడుదలకానున్నాయి. ఇక ఎగ్జిట్ పోల్స్ మాత్రం ఏప్రిల్ 29న సాయంత్రం 6 గంటలకు వెలువడనున్నాయి. అన్ని పార్టీలు నువ్వానేనా? అన్నట్టుగా ఫైటింగ్ చేస్తున్నాయి.

## లష్కరే తోయిబా అంతర్రాష్ట్ర ముఠా గుట్టురట్టు.. ఇద్దరు పాక్ ఉగ్రవాదులు సహా ఐదుగురు అరెస్ట్

మొదటి పేజీ తరువాయి

పాకిస్థాన్‌లోని లష్కరే హ్యాండ్లర్ షబీర్ అహ్మద్ లోన్ నిర్దేశంలో ఈ కార్యకలాపాలు సాగుతున్నట్లు దర్యాప్తులో తేలింది. అరెస్టయిన వారిని విచారించడం ద్వారా ఈ నెట్‌వర్క్‌లో ఇంకా ఎంతమంది ఉన్నారనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. రాజస్థాన్, హర్యానా రాష్ట్రాల పోలీసులతో కలిసి జమ్మూ కాశ్మీర్ పోలీసులు ఈ ఆపరేషన్‌ను సమన్వయం చేసుకుంటున్నారు. ఉగ్రవాద నెట్‌వర్క్‌లను సమూలంగా నిర్మూలించడమే లక్ష్యంగా ఈ దాడులు సాగుతున్నాయి.

## సమ్మెకు ముగింపు..పునఃప్రారంభం కానున్న ఎన్టీఆర్ వైద్యసేవ

న్యూస్ డెస్క్, 07 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): ఎన్టీఆర్ వైద్యసేవ (ఆరోగ్యశ్రీ) నెట్ వర్క్ ఆస్పత్రులు వారంరోజుల క్రితం చేపట్టిన సమ్మె నేటితో ముగిసింది. పథకం కింద వైద్యం చేయగా.. వాటి బకాయిలను ప్రభుత్వం చెల్లించకపోవడంతో స్పెషాలిటీ ఆస్పత్రుల అసోసియేషన్ సమ్మెకు పిలుపునిచ్చింది. తాజాగా ప్రభుత్వం అసోసియేషన్ తో చర్చించి.. 10 రోజుల్లో రూ.1000 కోట్ల బకాయిలను చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో.. సమ్మెను విరమిస్తున్నట్లు ప్రకటించింది. పదిరోజుల్లోగా బకాయిలు చెల్లించని నేపథ్యంలో.. మళ్లీ ఎన్టీఆర్ వైద్య సేవల్ని నిలిపివేస్తామని ఆస్పత్రుల యాజమాన్యాలు స్పష్టం చేశారు. సమ్మె విరమణతో ఎన్టీఆర్ వైద్యసేవ పథకం కింద చేసే అన్నిరకాల వైద్యసేవలు పునఃప్రారంభం కానున్నాయి. కాగా.. ప్రభుత్వంతో చర్చలు జరిపిన మినిట్స్ కూడా ప్రభుత్వ అధికారులు అసోసియేషన్ కు పంపినట్లు తెలుస్తోంది. అందులో ఇచ్చిన హామీలు, చర్చల వివరాలు కూడా స్పష్టంగా ఉన్నట్లు తెలుస్తోంది.

## కాంగ్రెస్ సర్కార్‌వి పిరికిపంద చర్యలు బీఆర్ఎస్ నేతల అరెస్టులపై ఆగ్రహం

మొదటి పేజీ తరువాయి

అరెస్టులు, కేసులు తమకు కొత్త కాదని, తెలంగాణ ఉద్యమం నుంచే ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొంటున్నామని గుర్తుచేశారు.

రైతుల సమస్యలను పరిష్కరించాల్సింది పోయి, వారికి మద్దతు ఇస్తున్న విపక్ష నేతలను అడ్డుకోవడం తప్పు అని ఆయన మండిపడ్డారు. అక్రమంగా నిర్బంధించిన నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

పరిగిలో ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో రైతుల నుంచి బలవంతంగా భూములు సేకరించడాన్ని తక్షణమే నిలిపివేయాలని కేటీఆర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రైతుల అనుమతి లేకుండా జరుగుతున్న ఈ చర్యలను బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, బాధితులకు అండగా నిలుస్తామని స్పష్టం చేశారు.

## ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో రాజ్ కేసిరెడ్డికి బెయిల్

న్యూస్ డెస్క్, 07 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఏ1 నిందితుడిగా ఉన్న రాజ్ కేసిరెడ్డికి రాష్ట్ర హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. గత ఏడాది ఏప్రిల్ 25న సిట్ అధికారులు అతన్ని అరెస్ట్ చేయగా, అప్పటి నుంచి జ్యుడీషియల్ కస్టడీలోనే కొనసాగుతున్నాడు. దాదాపు ఏడాది కాలంగా జైల్లో ఉన్న రాజ్ కేసిరెడ్డికి ఈ బెయిల్ కొంత ఊరటనిచ్చింది. ఇప్పటికే పలుమార్లు బెయిల్ కోసం దాఖలు చేసిన పిటిషన్లను కోర్టు తిరస్కరించగా, తాజాగా మరోసారి విచారణ జరిపిన హైకోర్టు షరతులతో బెయిల్ మంజూరు చేసింది.

## రేవంత్ రెడ్డికి కవిత కౌంటర్.. కేరళ ప్రజలకు హెచ్చరిక

న్యూస్ డెస్క్, 07 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): కేరళ ఎన్నికల ప్రచారం ముగింపు దశకు చేరుకుంటున్న వేళ, ఎల్‌డీఎఫ్--యూడీఎఫ్ నేతల మధ్య మాటల యుద్ధం మరింత వేడెక్కింది. సీఎం రేవంత్ రెడ్డి ప్రచారంలో పాల్గొంటూ పినరయి విజయన్‌పై చేసిన వ్యాఖ్యలకు ప్రతిగా తెలంగాణ జాగృతి చీఫ్ కల్వకుంట్ల కవిత స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో విడుదల చేసిన వీడియోలో కవిత మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలను నిలువునా మోసం చేసిందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన '6 గ్యారంటీలు' అమలు చేయకుండా ప్రజలను నిరాశపరిచిందని విమర్శించారు. రైతు రుణమాఫీ, ఉద్యోగాల కల్పన, రైతు సంక్షేమం వంటి ముఖ్య హామీలు ఇంకా నెరవేరలేదని పేర్కొన్నారు. ఇప్పుడు అదే హామీలతో రేవంత్ రెడ్డి కేరళలో ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణలో జరిగినట్లే కేరళలో కూడా ప్రజలు మోసపోవద్దని హెచ్చరిస్తూ, అభివృద్ధి కొనసాగాలంటే పినరయి విజయన్ వంటి అనుభవజ్ఞులైన నాయకత్వాన్నే ఎంచుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ వైఫల్యాలను ప్రస్తావిస్తూ కేరళ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కవిత చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

## కుక్కల దాడిలో చిరుత మృతి నీటి కోసం వచ్చి ప్రాణాలు కోల్పోయిన వన్యప్రాణి!

న్యూస్ డెస్క్, 07 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): నీటి కోసం వచ్చి కుక్కల దాడిలో చిరుత మృతి చెందింది. ఈ ఘటన కడప జిల్లాలోని చిన్నబాకరపురంలో చోటు చేసుకుంది. ఎండాకాలం కావడంతో వన్యప్రాణులు అడవిని వీడి జనావాసాల్లోకి రావడం ప్రాణాంతకంగా మారుతుంది. నీటి దాహాన్ని తీర్చుకునేందుకు అడవి నుంచి చిన్నబాకరపురం గ్రామానికి వచ్చిన ఒక చిరుతపులిపై స్థానిక ఊర కుక్కలు మూకుమ్మడిగా దాడి చేశాయి. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన చిరుత అక్కడికక్కడే మృతి చెందింది.

సాధారణంగా వేటలో క్రూరమృగమైన చిరుత, కుక్కల గుంపును ఎదుర్కోలేక ప్రాణాలు వదలడం స్థానికులను విస్మయానికి గురిచేసింది. చనిపోయిన చిరుతను చూసేందుకు గ్రామస్థులు భారీగా తరలివచ్చారు. సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. ఎండ తీవ్రత వల్ల నీటి వనరులు ఎండిపోవడంతో వన్యప్రాణులు గ్రామాల్లోకి వస్తున్నాయని అధికారులు పేర్కొన్నట్లు సమాచారం.

## విజయన్ మరో మోదీలా వ్యవహరిస్తుండు సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

న్యూస్ డెస్క్, 07 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): కేరళ సీఎం పినరయి విజయన్ కు రాసిన లేఖపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పినరయి విజయన్ ఎప్పుడు సిద్ధమన్నా తాను చర్చకు సిద్ధమని ఆయన సవాల్ విసిరారు. మంగళవారం ఆయన తిరువనంతపురంలో మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. పినరయి విజయన్‌కి రోల్ మోడల్స్ జ్యోతిబసు, సోమనాథ్ ఛటర్జీలా? లేక నరేంద్ర మోదీ, అమిత్ షానా? అని ప్రశ్నించారు. కానీ, ఆయన నరేంద్ర మోదీని తన రోల్ మోడల్‌గా భావిస్తున్నారని, ఆయన పద్ధతులు కేరళ ప్రజలకు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని విమర్శించారు. విజయన్ ఓ ముఖ్యమంత్రిలా కాకుండా, మరో నరేంద్ర మోదీ' తరహాలో ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. పినరయి విజయన్‌పై ఉన్న అవినీతి కేసుల నుంచి కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఆయనను రక్షిస్తోందని విమర్శించారు. అందుకే ఎన్ని ఆరోపణలు వచ్చినా ఆయనపై కేంద్ర సంస్థలు చర్యలు తీసుకోవడం లేదని రేవంత్ రెడ్డి కామెంట్ చేశారు. దేశ రాజకీయాల్లో ఇండియా కూటమి భాగస్వాముల మధ్య ఇటువంటి వాగ్వాదం చోటుచేసుకోవడం ఇప్పుడు ప్రాధాన్యత సంతరించుకుంది. కేరళలో కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీల మధ్య ఉన్న రాజకీయ వైరం ఈ వ్యాఖ్యలతో మరోసారి బహిర్గతమైంది.

## మాజీ మంత్రి హరీశ్ రావు హౌస్ అరెస్ట్.. పరిగి పర్యటనకు బ్రేక్!

న్యూస్ డెస్క్, 07 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ను పోలీసులు గృహ నిర్బంధం చేశారు. వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కోసం ప్రభుత్వం చేపట్టిన భూసేకరణను వ్యతిరేకిస్తున్న బాధితులను కలిసేందుకు ఆయన వెళ్లకుండా పోలీసులు ఈ చర్యలు చేపట్టారు. హరీశ్ రావు నివాసం వద్ద భారీగా పోలీసు బలగాలను మోహరించి, ఆయనను బయటకు రాకుండా అడ్డుకున్నారు.

నేతల అరెస్టులు – గృహ నిర్బంధాలు

కేవలం హరీశ్ రావు మాత్రమే కాకుండా, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో పాటు ఉమ్మడి రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ నేతలను కూడా పోలీసులు గృహ నిర్బంధం చేశారు. పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డిని పోలీసులు ఇప్పటికే అరెస్టు చేశారు. ఇండస్ట్రియల్ పార్క్ పేరిట తమకు ఉన్న 1200 ఎకరాల సాగు భూములను రేవంత్ రెడ్డి ప్రభుత్వం బలవంతంగా లాక్కుంటోందని ఆరోపిస్తూ రైతులు గత కొన్ని రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. ఈ దీక్షా శిబిరానికి సంఘీభావం తెలిపేందుకు వస్తున్న హరీశ్ రావు పర్యటనకు పోలీసులు అనుమతి నిరాకరించారు.

ప్రభుత్వ తీరుపై బీఆర్ఎస్ ఆగ్రహం

రైతుల పక్షాన నిలబడితే అరెస్టులు చేస్తారా అని బీఆర్ఎస్ నేతలు మండిపడుతున్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును ప్రభుత్వం కాలరాస్తోందని హరీశ్ రావు విమర్శించారు. భూములు కోల్పోతున్న రైతుల ఆవేదనను వినే తీరిక ప్రభుత్వానికి లేకపోగా, వారిని పరామర్శించేందుకు వస్తున్న ప్రతిపక్ష నేతలను అడ్డుకోవడం దుర్మార్గమని ఆరోపించారు. ప్రస్తుతం పరిగి నియోజకవర్గంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీగా మోహరించారు.

## కొత్తగా డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలనుకునే వారికి షాక్

మొదటి పేజీ తరువాయి

కానీ ఇకపై మరో టెస్ట్ కూడా పాస్ కావాల్సి ఉంటుంది. ఆ టెస్ట్ పాసైతేనే ఎల్ఎల్ఆర్ కు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని ఆర్టీఏ అధికారులు తెలిపారు. ఇక నుంచి ఈ రెండు టెస్టుల కంటే ముందు రోడ్ సేఫ్టీ టెస్ట్ పాస్ కావాల్సి ఉంటుందని అధికారులు వెల్లడించారు.

డ్రైవింగ్ లైసెన్స్ ఉన్నప్పటికీ కొందరు డ్రైవర్లు ప్రమాదాలకు కారణమవుతుంటారు. నైపుణ్యం లేక, ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన లేకపోవడం, రూల్స్ పాటించకపోవడం, రోడ్డు సేఫ్టీపై కూడా అవగాహన లేకపోవడం వల్ల ప్రమాదాలకు కారణమవుతుంటారు. ఇలాంటి ఘటనలకు చెక్ పెట్టేందుకు అధికారులు ట్రాఫిక్ నిబంధనలు తెలిసేలా లైసెన్సుల జారీకి ముందే రోడ్ సేఫ్టీపై అవగాహన కల్పించేందుకు టెస్ట్ నిర్వహించనున్నారు. ఈ టెస్ట్ పాసైతే సర్టిఫైడ్ నంబర్ ఇస్తారు. ఈ నంబర్ ద్వారా లర్నింగ్ కు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

కొత్తగా లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి స్లాట్ బుక్ చేసుకున్న రోజే ఆర్టీఏ ఆఫీసులో ట్రాఫిక్ రూల్స్ పై కంప్యూటర్‌లో పరీక్ష నిర్వహిస్తారు. అందులో పాస్ అయితే వెంటనే లెర్నింగ్ లైసెన్స్ జారీ చేస్తారు. దీని వ్యాలిడిటీ 6 నెలల వరకు ఉంటుంది. ఈలోపు పర్మినెంట్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకోవాలి. స్లాట్ బుక్ చేసుకున్న రోజు దరఖాస్తుదారు టూవీలర్ లేదా కారును టెస్ట్ ట్రాక్ పై నడపాల్సి ఉంటుంది. ఈ టెస్ట్ లో పాసైతేనే పర్మినెంట్ లైసెన్స్ జారీ చేస్తారు. రోడ్డు భద్రతా రూల్స్ తప్పనిసరిగా అమలు చేయాలని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆదేశించిన నేపథ్యంలో అధికారులు ఈ కొత్త రూల్ అమలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.

## నా వ్యక్తిగత వీడియోలు తొలగించండి హైకోర్టును ఆశ్రయించిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్

న్యూస్ డెస్క్, 07 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న తన వ్యక్తిగత వీడియోలు, ఫోటోలపై జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించారు. తన ప్రైవసీకి భంగం కలిగించేలా ఉన్న ఆ కంటెంట్‌ను తక్షణమే తొలగించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ ఆయన కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సామాజిక మాధ్యమాల్లో హర్షవీణ అనే మహిళతో ఎమ్మెల్యే ఉన్న ఫోటోలు, వీడియోలను కొందరు ఉద్దేశపూర్వకంగా వైరల్ చేస్తున్నారని తన పిటిషన్‌లో పేర్కొన్నారు. అయిత అవి తన క్లయింట్ వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీసేలా ఉన్నాయని, తక్షణమే వాటిని అన్ని ప్లాట్‌ఫామ్‌ల నుంచి తొలగించేలా ఉత్తర్వులు జారీ చేయాలని న్యాయస్థానానికి విజ్ఞప్తి చేశారు. కాగా, ఐదు రోజుల క్రితం గతంలో ఎమ్మెల్యేతో సన్నిహితంగా ఉన్న హర్షవీణ అనే మహిళపై తాతంశెట్టి నాగేంద్ర అనే వ్యక్తి దాడికి పాల్పడ్డారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తాతంశెట్టి నాగేంద్రపై ఇప్పటికే పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. ఈ పరిణామాల మధ్య ఎమ్మెల్యేకు సంబంధించిన వీడియోలు బయటకు రావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. తన వ్యక్తిగత జీవితాన్ని అడ్డుపెట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పిటిషన్‌పై హైకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుం వేచి చూడాల్సిందే మరి.

## ఈనెల 15 తర్వాత ఆ ఖాతాలు క్లోజ్!




న్యూస్ డెస్క్, 07 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): పంజాబ్ నేషనల్ బ్యాంక్ కస్టమర్లకు బిగ్ అలర్ట్. మూడు సంవత్సరాలుగా ఎలాంటి ట్రాన్సాక్షన్స్ జరపని ఖాతాలు, జీరో బ్యాలెన్స్ ఉన్న అకౌంట్లను క్లోజ్ చేసేందుకు నిర్ణయం తీసుకుంది పంజాబ్ నేషనల్ బ్యాంక్. ఈ నెల 16వ తేదీ నుంచి ట్రాన్సాక్షన్ జరగని ఖాతాలను క్లోజ్ చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించింది.

ఖాతాలు ఇనాక్టివ్ గా ఉండటం వల్ల మోసాలు జరిగే ప్రమాదం పొంచి ఉందని ఈ సందర్భంగా వెల్లడించింది. ఒకవేళ వినియోగదారులు తమ అకౌంట్లు కొనసాగించాలని కుంటే ఈ నెల 15వ తేదీలోపు కేవైసీ అప్డేట్ చేసుకోవాలని సూచనలు చేసింది. దాంతో పాటు మనీ ట్రాన్జక్షన్స్ కూడా రెగ్యులర్ గా చేయాలని కోరింది. లేకపోతే ఖాతాలు మాత్రం క్లోజ్ చేయడం పక్కా అని వెల్లడించింది.

## అన్నమయ్య జిల్లాలో జూనియర్ లాయర్ దారుణహత్య




న్యూస్ డెస్క్, 07 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): రాష్ట్రంలో క్రైం రేటు రోజురోజుకూ పెరుగుతోంది. వివాహేతర సంబంధాలు, భూ వివాదాలు, పర్సనల్ పగలు ఇలా రకరకాల కారణాలతో ప్రతిరోజూ దారుణమైన హత్యోదంతాలు వెలుగుచూస్తున్నాయి. తాజాగా అన్నమయ్య జిల్లాలో ఓ యువ న్యాయవాది హత్యకు గురయ్యారు. పీలేరు నియోజకవర్గం కేవీ పల్లి మండలం వడ్డిపల్లికి చెందిన న్యాయవాది ఎల్లయ్యను సోమవారం రాత్రి దారిదోపిడీ ముఠా దారుణంగా హతమార్చింది. తన ఇంటివద్ద ఉన్న ఎల్లయ్యను రాళ్లతో కొట్టి చంపారు.

గతంలో వడ్డిపల్లి గ్రామంలో కొందరు యువకులు ముఠాగా ఏర్పడి దారిదోపిడీలకు పాల్పడేవారు. ఈ కేసులో ఎల్లయ్య పోలీసులకు వారిగురించి సమాచారమిచ్చి పట్టించారు. అప్పటి నుంచి ఎల్లయ్యపై ఆ ముఠా కక్షగట్టింది. చంపేస్తామని బెదిరించగా.. ప్రాణభయంతో ఎల్లయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ తర్వాత తుపాకీ లైసెన్సు కోసం అప్లై చేసుకున్నారు. ఈలోగానే దోపిడీ ముఠా ఎల్లయ్యపై దాడి చేసి దారుణంగా చంపేసింది.

క్రాంతి KR TV
epaper.krtvnews.com
తెలంగాణ

# ధాన్యం దళారుల పాలు

- యాసంగి కొనుగోలు ఆసన్నమైన కేంద్రాలు ఏర్పాటులో జాప్యం
- ఇప్పటికే ముందస్తుగా నాట్లు వేసిన చోట చేతికి అందిన పంట
- దిక్కు తోచని స్థితిలో దళారులను ఆశ్రయిస్తున్న రైతన్నలు
- దళారులు చెప్పిందే ధర
- క్వింటల్ కు రూ.500 పైగా నష్టం
- మరి కొన్ని రైస్ మిల్లులో గంటకో తీరు ధాన్యం ధర



వరి కోస్తున్న హార్వెస్టర్

సిద్దిపేట (క్రాంతి న్యూస్) నారాయణరావుపేట, యాసంగిలో కంటికి రెప్పలా కాపాడుతున్న పంట చేతికొచ్చిన రైతన్న కళ్ళల్లో మాత్రం ఆనందం ఆవిరవుతుంది. ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని నిల్వ చేసుకునే సదుపాయం లేదు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఇంకా ప్రారంభించకపోవడంతో అన్నదాతలు దళారులను ఆశ్రయించక తప్పడం లేదు.

**దిక్కుతోచని స్థితిలో రైతులు.!!**

అకాల వర్షాలు, వడగండ్ల వానల భయంతో జిల్లాలో పలుచోట్ల రైతులు ముందు చూపుతో సాగు చేసి , ముందే కోతలు పూర్తి చేశారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో ప్రభుత్వం యంత్రాంగం నిమ్మకునీరు ఎత్తినట్లు వివరించడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. దీంతో రైతుల తమ ధాన్యాన్ని ట్రాక్టర్ల ద్వారా నేరుగా రైస్ మిల్లులకు తరలింపుతున్నారు. అక్కడ దళారులు నిర్ణయించిన ధరకే విక్రయించాల్సి వస్తుంది. కొన్ని రైస్ మిల్లులో గంటకో తీరుగా ధాన్యం ధర పెడుతున్నారు.

**క్వింటాలుకు రూ.1780.. భారీ నష్టం.!!**

ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటాలుకు రూ.23,89 ఉండగా, ప్రస్తుతం మార్కెట్ దళారులు కేవలం 1789,1800 లకే కొనుగోలు చేస్తున్నారు. అంటే ప్రతి క్వింటాల్ పై దాదాపు రూ. 590 నుండి 600 మేర నష్టపోతున్నారు. పెట్టుబడి ఖర్చులు పెరిగిపోయిన తరుణంలో, వచ్చిన పంటను ఇంత తక్కువ ధరకు అమ్ముకోవడం రైతన్నలకు భారీ నష్టం చేకూరుతుంది.





కుంభాల నాగేష్ రెడ్డి (ఎఫ్ పి ఓ చైర్మన్) నారాయణరావుపేట

**కొనుగోలు కేంద్రాలు ఎప్పుడు ప్రారంభిస్తారు?**

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఇంకెప్పుడు ప్రారంభిస్తారు. కొనుగోలు కేంద్రాలు లేక దళారులను ఆశ్రయించాల్సి వస్తుంది. యాసంగిలో సాగునీటి సమస్య అధికమించేందుకు ముందస్తుగా నాట్లు వేసి సాగు చేయగా, పంట చేతికి అందింది. చాలా చోట్ల వరి కోతలు జరుగుతున్నాయి. అధికారులు, ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదు. అకాల వర్షాలకు రైతులు నష్టపోయే అవకాశం ఉన్నందున వెంటనే ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులకు మద్దతు ధర అందించాలి.

## కాంగ్రెస్ పాలనలో పేదల ఆరోగ్యానికి భరోసా

### ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

### 268 మంది లబ్ధిదారులకు రూ.75.40 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎంపీ



ఖమ్మం, 07 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేదల ఆరోగ్యానికి భరోసా లభిస్తోందని, పేదలందరికీ రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య చికిత్సలు పొందిన పేదలను ఆదుకునేందుకు, తన సిఫారసుతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి (సీ.ఎం.ఆర్.ఎఫ్) చెక్కులను మంగళవారం ఖమ్మం లోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంప్ కార్యాలయంలో పంపిణీ చేశారు. పలు మండలాలకు చెందిన 268మందికి రూ. 75.40 లక్షల మేరకు లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, టీ.పీ.సీ.సీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి తదితరులతో కలిసి ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ, అన్ని వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, తెలిపారు. ఆరు గ్యారంటీలను అమలు చేస్తూ, ఆరోగ్య భద్రతలో ముందుంటూ పేదలకు అండగా నిలుస్తోశీదని చెప్పారు. ఈ సందర్భంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులు పొందిన లబ్ధిదారులంతా, ఎంపీ రఘురాం రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, పలువురు సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల బాధ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 48వ డివిజన్ లో భయబ్రాంతులకు గురిచేస్తూ, ప్రాణహానిగా ఉన్న కోతులను బోనులో బంధించి ఫారెస్ట్ కు తరలించిన, కార్పొరేషన్ సిబ్బంది



ఖమ్మం, 07 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): స్థానిక 48వ డివిజన్ లో గత కొంతకాలంగా కోతుల బెడద విపరీతంగా పెరిగి, స్థానికంగా మహిళలు వృద్ధులు, చిన్నపిల్లలు, భయభ్రాంతులకు గురి అవుతూ, వారి రోజువారి పనికి అటంకంగా ఏర్పడి మనోవేదన చెందుతున్నారు. ఈ విషయాన్ని డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావుకీ తెలిపిన వెను వెంటనే స్పందించి, సంబంధిత కార్పొరేషన్ అధికార్లకు తెలియ పరిచి, మంగళవారం కార్పొరేషన్ సిబ్బందిచే బోనులో కోతులను బంధించి ఫారెస్ట్ ప్రాంతంలోనికికి తరలించడం జరిగింది. సమాచారాన్ని తెలియజేసిన వెను వెంటనే స్పందించిన కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు, కోతుల బెడద నుంచి విముక్తి కలిగించటం పై సర్వత్ర హర్ష వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ జవాన్ మరియు సిబ్బంది ప్రాంత నాయకులు రమణ, తోకల ప్రభాకర్, వీరస్వామి, అర్.టీ.సి బాబు, రాము,రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల రైల్వే పాసులు పునరుద్ధరించేలా కృషి చేయండి

## ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డికి డబ్ల్యూజేఐ వినతి

ఖమ్మం, 07 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): కరోనా సమయంలో నిలిపి వేసిన, జర్నలిస్టుల రైల్వే ప్రయాణ రాయితీలను (రైల్వే కన్సెషన్) పునరుద్ధరించేలా, కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడాలని, కోరుతూ ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డికి వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూ.జే.ఐ) ఖమ్మం జిల్లా ప్రతినిధులు మంగళవారం వినతి పత్రం సమర్పించారు. దీనిపై స్పందించిన ఆయన జర్నలిస్టుల రైల్వే పాసుల సమస్య తన దృష్టిలో వుందన్నారు. ఖచ్చితంగా సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఖమ్మంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో ఎం.పీ రఘురాం రెడ్డిని కలిసిన, డబ్ల్యూజేఐ రాష్ట్ర కార్యదర్శి నారా సుబ్రమణ్యేశ్వర రావు (ఎన్.ఎస్ రావు), ఖమ్మం జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్, జిల్లా కోకన్వీనర్లు అమరనేని రామకృష్ణ, నాగరాజు దేవర, ఖమ్మం అసెంబ్లీ నియోజక వర్గ కన్వీనర్ కె.కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా నాయకులు బొడ్డుపల్లి రవీందర్ తదితరులు కేంద్రం రైల్వే ప్రయాణ రాయితీ పాసులను పునరుద్ధరించక పోవడం వల్ల జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. దేశ వ్యాప్తంగా జర్నలిస్టులకు దశాబ్దాలుగా అందుబాటులో ఉన్న రైల్వే ప్రయాణ రాయితీలను, కరోనా మహమ్మారి వ్యాప్తి సమయంలో కేంద్ర ప్రభుత్వం తాత్కాలికంగా నిలిపి వేసిందని, తెలిపారు. ప్రస్తుతం దేశంలో పరిస్థితులు చక్కబడి, రైల్వే సేవలు పూర్తి స్థాయిలో పునరుద్ధరించబడినప్పటికీ, జర్నలిస్టులకు ఇచ్చే రాయితీలను మాత్రం ఇంకా పునరుద్ధరించ లేదని ఎం.పీ రఘురాం రెడ్డి దృష్టికి తెచ్చారు. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ కూడా గతంలో రాయితీలను పునరుద్ధరించాలని, సిఫార్సు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. క్షేత్ర స్థాయిలో



వార్తల సేకరణ కోసం జర్నలిస్టులు నిరంతరం ప్రయాణాలు చేయాల్సి ఉంటుందని, ముఖ్యంగా గ్రామీణ మరియు జిల్లా స్థాయి జర్నలిస్టులకు ఈ రాయితీ ఎంతో ఆర్థిక భరోసానిచ్చేదని, పాసులు నిలిపి వేయడం వల్ల జర్నలిస్టులపై అదనపు ఆర్థిక భారం పడుతోందని ఎం.పీ రామ సహాయం రఘురాం రెడ్డి కి వివరించారు.

# ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షుడిగా గోపాల్ మిశ్రా

## హర్షధ్వానాలతో అధ్యక్షుడి ఏకగ్రీవ ఎన్నికకు ఆమోదం

## అభినందనలు తెలిపిన పలు రాష్ట్రాల నేతలు

కుత్బుల్లాపూర్, 07 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) జాతీయ అధ్యక్షుడుగా ఉత్తర్ ప్రదేశ్ కు చెందిన సీనియర్ జర్నలిస్టు గోపాల్ మిశ్రా ఎన్నికయ్యారు. రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లో గత సెప్టెంబర్ నెలలో ప్రారంభమైన అధ్యక్ష ఎన్నిక ప్రక్రియ సోమవారం న్యూఢిల్లీలో ముగిసింది. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన ఐఎఫ్ డబ్ల్యూజే, అనుబంధ సంఘాల ప్రతినిధుల ఓటింగ్ ద్వారా జాతీయ అధ్యక్షుడి ఎన్నిక జరిగింది. ప్రధాన ఎన్నికల అధికారి(సీఆర్ఓ) సంతోష్ చతుర్వేది (ఉత్తర ప్రదేశ్), సహాయ ఎన్నికల అధికారులు (ఏసీఆర్ఓ) మామిడి సోమయ్య (తెలంగాణ), మరూఫ్ రజా (ఢిల్లీ)తదితరులు ఈ ఎన్నికలను నిర్వహించారు. అధ్యక్షుడి ఏకగ్రీవ ఎన్నికను న్యూఢిల్లీలోని నిజాముద్దీన్, బి-35 లో ఉన్న జర్నలిస్ట్స్ యూనియన్ ఆఫ్ ఢిల్లీ (జేయూడీ) ప్రాంగణంలో జరిగిన ఐఎఫ్ డబ్ల్యూజే వర్కింగ్ కమిటీ సమావేశంలో ప్రకటించారు. గత సంవత్సరం వరకు అధ్యక్షుడిగా ఉన్న డాక్టర్ కే. విక్రమరావు మరణించడంతో ఆయన స్థానంలో కొత్త అధ్యక్షుడి ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు గోపాల్ మిశ్రా, మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ప్రస్తుతం వర్కింగ్ జర్నలిస్టులు రెండు వైపుల నుంచి ఒత్తిళ్లను ఎదుర్కొంటున్నారని అన్నారు.ఒకవైపు ఆదాయ వనరుల పతనం వల్ల ఏర్పడిన ఆర్థిక సంక్షోభం, మరోవైపు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) వాడకం పెరగడం వల్ల న్యూస్ రూమ్ ల పనితీరు గందరగోళంలో పడిందని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో జర్నలిస్టులు అకారణంగా తమ జీవనోపాధిని కోల్పోకుండా చూడటం మన మొదటి కర్తవ్యమని అన్నారు. డిజిటల్ శ్రమ వాస్తవికతను ప్రతిబింబించే వేతన రక్షణను సాధించడం మన రెండవ కర్తవ్యమని గోపాల్ మిశ్రా అన్నారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై రాబోయే రోజుల్లో పోరాటం చేస్తామని అన్నారు. ఏఐఆర్ఎఫ్ ప్రధాన కార్యదర్శి శివగోపాల్ మిశ్రా హాజరై, స్వర్గీయ డాక్టర్ విక్రమ్ రావును జర్నలిస్టుల శ్రేయస్సు కోసం అందించిన సేవలను కొనియాడారు.ఐఎఫ్‌డబ్ల్యూజే అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు గోపాల్ మిశ్రా,ను అభినందించారు. ఆయన తన బాధ్యతల్లో





విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ, డాక్టర్ కె. విక్రమ్ రావు, చూపిన మార్గంలో నడవాలని కోరారు. నూతనంగా ఎన్నికైన ఐఎఫ్ డబ్ల్యూజే అధ్యక్షుడు గోపాల్ మిశ్రా 'ది టైమ్స్ ఆఫ్ ఇండియా' 'నేషనల్ హెరాల్డ్' పత్రికలలో సీనియర్ సంపాదకీయ పదవులను నిర్వహించారు. భారతదేశపు మొట్టమొదటి ఇంటర్నెట్ న్యూస్ పోర్టల్‌ను ప్రారంభించారు. మాజీ రాష్ట్రపతి వి.వి. గిరిచే గుర్తింపు పొందిన పయనీర్ ఎంప్లాయీస్ యూనియన్‌ను స్థాపించారు. రెండు రోజుల పాటు జరిగిన ఐఎఫ్‌డబ్ల్యూజే వర్కింగ్ కమిటీ సమావేశాల్లో సీనియర్ వర్కింగ్ కమిటీ సభ్యులు, జాతీయ ఉపాధ్యక్షుడు ఉపేంద్ర సింగ్ రాథోడ్, కోశాధికారి రజత్ మిశ్రా, కార్యదర్శులు పి. ఆనందం, కె. విశ్వదేవరావు, రాష్ట్ర అధ్యక్షుడు సల్మాన్ ఖాన్ (మధ్యప్రదేశ్) తదితరులు,ఢిల్లీ జర్నలిస్ట్స్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాలకు చెందిన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హసీబ్ సిద్ధిఖీ, దేవరాజ్ సింగ్ (ఉత్తరప్రద్దశ్), ప్రమోద్ దత్, సుధీర్ మధుకర్(బీహార్), సి. భూపతి(తమిళనాడు), భరత్ భూషణ్, దీపక్ కుమార్ (జార్ఖండ్), నమిత బోరా (అస్సాం), శాంత కుమారి, నారాయణ్ వైద్య(కర్ణాటక), ఓం ప్రకాష్ సింగ్, ముఖేష్ కుమార్ (మహారాష్ట్ర), బిజోయ్ పాల్ (త్రిపుర), అమిత్ రాయ్ (పశ్చిమ బెంగాల్), అరుణ్ శర్మ, ప్రయాగ్ పాండే (ఉత్తరాఖండ్), సీనియర్ పాత్రికేయులు ప్రేమ్ కాంత్ తివారీ, నితిన్ శ్రీవాత్సవ (ఉత్తరప్రదేశ్),వి. రవికుమార్ (టీడబ్ల్యూజేఎఫ్, హైదరాబాద్) తదితరులు కొత్త అధ్యక్షుడికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 వ రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో రహదారి అక్రమణాల తొలగింపు



కుత్బుల్లాపూర్, 07 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా కొంపల్లి సర్కిల్-56 పరిధిలో రహదారి ఆక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డిప్యూటీ కమిషనర్ ఎన్. కృష్ణారెడ్డి, ఏసీపీ వాణి, పర్యవేక్షించారు. సూరారం చెరువు కట్ట నుండి సాయి బాబా నగర్ లారీ అడ్డా వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.ఈ డ్రైవ్‌లో మొత్తం 33 అక్రమ రహదారి ఆక్రమణలు ఫుట్‌పాత్ అడ్డంకులను తొలగించారు. దీని వల్ల ట్రాఫిక్ సమస్యలు తగ్గి, పాదచారులకు సౌకర్యవంతమైన రాకపోకలు కల్పించబడినాయి. ప్రజలు రహదారులను ఆక్రమించకుండా, ట్రాఫిక్ నియమాలను పాటించాలని అధికారులు సూచించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆక్రమణలపై కఠిన చర్యలు కొనసాగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా రాయలసీమ

## రూ.39,436 కోట్ల విలువైన 31 ప్రాజెక్టులకు ఆమోదం.!



ఏపీ న్యూస్, 07 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): రాష్ట్రంలో సౌర విద్యుత్ ఉత్పత్తి చేసే పూర్తి సామర్ధ్యాన్ని వినియోగించుకునేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రత్యేకించి రాయలసీమ జిల్లాల్లో సౌరవిద్యుత్ ప్రాజెక్టులను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసి పునరుద్పాదక విద్యుత్ ను తయారు చేసుకునేందుకు వీలుందని ఆయన సూచించారు. దీనికి అనుగుణంగా ఈ రంగంలో పెట్టుబడులను ఆకర్షించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

అలాగే ఉత్పాదనకు అనుగుణంగా భవిష్యత్తులో ఆ విద్యుత్ ను ఇతర రాష్ట్రాలకు సరఫరా చేసేలా ట్రాన్స్ మిషన్ లైన్లను కూడా సిద్ధం చేసుకోవాలని సీఎం సూచించారు. సచివాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 16వ ఎస్ఐపీబీ సమావేశం రాష్ట్రంలో వివిధ రంగాల్లో పెట్టుబడి ప్రతిపాదనలకు ఆమోదం తెలియచేసింది. ఈ సమావేశానికి మంత్రులు నారాలోకేష్, కె.అచ్చెన్నాయుడు, పి.నారాయణ, కందుల దుర్గేష్, అనగాని సత్యప్రసాద్, టీజీ భరత్, గొట్టిపాటి రవికుమార్, బీసీ జనార్ధన్ రెడ్డి, వాసంశెట్టి సుభాష్ , సీఎస్ జి.సాయి ప్రసాద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

పరిశ్రమలు, విద్యుత్, ఐటీ, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో రూ. 39,436.84 కోట్ల విలువైన ప్రతిపాదనలకు రాష్ట్రస్థాయి పెట్టుబడుల బోర్డు ఆమోదం తెలియచేసింది. 31 ప్రాజెక్టుల ద్వారా 1,11,278 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు దక్కనున్నాయి. ప్రత్యేకించి రాయలసీమ జిల్లాల్లో సౌర విద్యుత్ ఉత్పత్తి చేసే సామర్ధ్యానికి అనుగుణంగా పెట్టుబడులను ఆకర్షించాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. పస్తుతం రాష్ట్రంలో 325 గిగావాట్ల సౌరవిద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఉత్పత్తి అయిన విద్యుత్ ను స్టేట్ గ్రిడ్, సెంట్రల్ గ్రిడ్ కు కనెక్టు చేసేలా చూడాలని మంత్రి లోకేష్ సూచనలు చేశారు.

దీనిపై స్పందించిన సీఎం సమీప భవిష్యత్తులో ఉత్పత్తి అయిన విద్యుత్ ను ఇతర రాష్ట్రాలకు కూడా సరఫరా చేసేలా ట్రాన్స్ మిషన్ లైన్లను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం రాజస్థాన్ లో సౌర విద్యుత్ ఉత్పత్తి జరుగుతున్నా పూర్తి స్థాయిలో వినియోగించుకోలేని పరిస్థితి ఉందని.. ఇలాంటి పరిస్థితి తలెత్తకుండా ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎలక్ట్రానిక్స్ రంగంలో కంజ్యూమర్ ప్రాడెక్ట్స్ తయారీలో ఏపీ కీలకంగా మారాలని ముఖ్యమంత్రి సూచించారు. శ్రీసిటీ, కొప్పర్తి, అనంతపూర్ లలో ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్ పరిశ్రమలు ఏర్పాటు అయ్యేలా పెట్టుబడుల్ని ఆకర్షించాలన్నారు. రాష్ట్రంలో జీసీసీల ఏర్పాటుపై కూడా దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. ఏపీ జీసీసీలకు కేంద్రంగా మారాలన్నారు. వ్యవసాయం, ఉద్యాన, ఆక్వా కల్చర్ రంగాల్లో వస్తున్న వ్యర్ధాలను సద్వినియోగం చేసుకునేలా ప్రాజెక్టులను ఆహ్వానించాలని సీఎం స్పష్టం చేశారు. ఈ రంగాల్లో కాలుష్య కారకాలు లేకుండా ఇథనాల్ తరహా బై ప్రాడెక్టులు వచ్చేలా చూడాలని దీనికి సంబంధించిన అంశాలపై అధ్యయనం చేయాలన్నారు. దీనిపై కేంద్రం నుంచి సహకారం కూడా తీసుకోవాలని సూచించారు.

రాష్ట్రంలో వివిధ పెట్టుబడి ప్రతిపాదనతో వస్తున్న పరిశ్రమల్లో ఆధునిక భద్రతా ప్రమాణాలను ఏర్పాటు చేసుకోవటం పై కూడా దృష్టి సారించాలని సీఎం సూచించారు. భవిష్యత్తులో ఉత్పన్నమయ్యే ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కోనేలా ఈ సేఫ్టీ స్టాండర్డ్స్ ను నిర్దేశించాలన్నారు. ఫార్మా, స్టీల్, గ్రీన్ ఎనర్జీ, బీఈఎస్ లాంటి ప్రాజెక్టులు ఏర్పాటు అవుతున్న నేపథ్యంలో భద్రతా ప్రమాణాలపై ప్రత్యేకంగా ఓ ఎస్ఓపీని సిద్ధం చేయాలని సూచించారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ నిబంధనలకు అనుగుణంగా ఈ భద్రతా ప్రమాణాలను పారిశ్రామిక యూనిట్లు కలిగి ఉండాలని తేల్చి చెప్పారు.

ఇటీవల రాష్ట్రంలోని బాణా సంచా తయారీ యూనిట్లలో జరిగిన ప్రమాదాల నేపథ్యంలో ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. బాణా సంచా తయారీ యూనిట్లు, మిల్క్ డెయిరీలు లాంటి అంశాల్లో ఉల్లంఘనలు లేకుండా ప్రామాణిక విధానాలు జారీ చేయాలని సూచించారు. నిర్దేశిత ప్రమాణాలను పాటించే విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అమరావతి క్వాంటం టవర్స్ ను త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. భూములు కేటాయించిన పర్యాటక ప్రాజెక్టులు నిర్దేశిత గడువులోగా కార్యకలాపాలు ప్రారంభించేలా చూడాలని.. ఈ విషయంలో ఎలాంటి మినహాయింపు లేదన్నారు.

రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డులో ఆమోదం పొందిన ప్రాజెక్టులు త్వరితగతిన ప్రారంభం అయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. వీటితో పాటు భాగస్వామ్య సదస్సులో కుదుర్చుకున్న ఒప్పందాలు కూడా సాకారమయ్యేలా చర్యలు చేపట్టాలని ప్రత్యేకించి ఆయా ప్రభుత్వ శాఖలు వీటిపై దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా ఆయా ప్రాజెక్టులు గ్రౌండ్ అయ్యేలా చర్యలు చేపట్టాల్సి ఉందన్నారు. భారీ ప్రాజెక్టులపై ప్రతీ ఎస్ఐపీబీ సమావేశంలోనూ సమీక్షిద్దామని సీఎం స్పష్టం చేశారు.

మరోవైపు ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఉత్పత్తి సామర్ధ్యం పెరగాలన్నారు. పామాయిల్, కోకో లాంటి ఉద్యాన ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించేలా చూడాలని సీఎం సూచించారు. ఉద్యాన ఉత్పత్తులు 200 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 400 లక్షల మెట్రిక్ టన్నులకు పెరగాలని అన్నారు. దీనికి తగినట్టుగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు కూడా పెరిగితే రైతులకు ప్రయోజనం చేకూరుతుందని స్పష్టం చేశారు. ప్రాడెక్టు పర్ఫెక్షన్ పై కూడా దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంఎస్ఎంఈ పార్కుల్లో పారిశ్రామిక యూనిట్ల ఏర్పాటు వేగంగా జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు.

రాష్ట్రంలో ఏర్పాటు అవుతున్న ప్రాజెక్టులు, పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన వివరాలను వెబ్ సైట్ లో పొందుపరచాలని సీఎం సూచించారు. తాజాగా 16వ ఎస్ఐపీబీ సమావేశం ఆమోదించిన పెట్టుబడులతో కలిపి రాష్ట్రంలో గడచిన 22 నెలల్లో ఇప్పటి వరకు 264 ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. వీటి ద్వారా రూ.9.36 లక్షల కోట్ల పెట్టుబడులు, 9.60 లక్షల మందికి ఉద్యోగాలు దక్కనున్నాయి. విశాఖలో జరిగిన భాగస్వామ్య సదస్సు ద్వారా 538 ఎంఓయూలకు గానూ రూ.11.38 లక్షల పెట్టుబడులు, 13.95 లక్షల మందికి ఉద్యోగాలు రానున్నాయి. మొత్తంగా 802 ప్రాజెక్టుల ద్వారా రూ.20.74 లక్షల కోట్ల పెట్టుబడులు, 23.55 లక్షల ఉద్యోగాల కల్పన జరుగనుంది.

# అగరబత్తీల తయారీ పేరుతో రూ. 25 కోట్ల కుచ్చు టోపీ.. జాగ్రత్త సుమీ.!



ఏపీ న్యూస్, 07 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): రాజమండ్రి కేంద్రంగా సాగుతున్న భారీ ఆర్థిక మోసం వెలుగులోకి వచ్చింది. అగరబత్తీలు, ఇతర వస్తువుల తయారీ పేరుతో సుమారు 3,000 మంది మహిళలను నమ్మించి, వారి నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేసి ముంచేసిన ఉదంతంపై రాజమండ్రి త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. అనకాపల్లికి చెందిన వరదా మోహన్ కృష్ణ అనే వ్యక్తి నాలుగేళ్ల క్రితం ఒక పథకాన్ని ప్రవేశపెట్టాడు. ఇంటి వద్దే ఖాళీగా ఉండే మహిళలకు ఉపాధి కల్పిస్తామంటూ ఆశ చూపాడు.

ఇందులో భాగంగా అగరబత్తీలు, ఇతర గృహోపకరణాలు తయారు చేస్తే వాటిని తిరిగి తమ సంస్థే కొనుగోలు చేస్తుందని నమ్మించాడు. అయితే ఈ పథకంలో చేరాలంటే ఒక్కొక్కరు రూ. 1 లక్ష డిపాజిట్ చేయాలని, అలా చేస్తే నెలకు రూ. 12,500 చొప్పున ఆదాయం వస్తుందని భారీ ఆఫర్ ప్రకటించాడు. ఈ స్కీంను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి సంధ్యారాణి అనే మహిళ ద్వారా యూట్యూబ్ లో వీడియోలు చేయించి విపరీతమైన పబ్లిసిటీ కల్పించారు. ఈ ప్రచారానికి ఆకర్షితులైన ఉభయ గోదావరి జిల్లాలతో పాటు పలు ఇతర జిల్లాలకు చెందిన మహిళలు లక్షలాది రూపాయలు డిపాజిట్ చేశారు. దాదాపు 3,000 మంది బాధితులు సుమారు రూ. 25 కోట్ల వరకు ఈ సంస్థలో పెట్టుబడి పెట్టినట్లు ప్రాథమిక అంచనా.

గత నాలుగు నెలలుగా డిపాజిట్ దారులకు రావాల్సిన నెలవారీ ఆదాయం నిలిచిపోవడంతో బాధితుల్లో ఆందోళన మొదలైంది. అలాగే నిర్వాహకుల నుంచి సరైన సమాధానం రాకపోవడంతో తాము మోసపోయామని గ్రహించిన మహిళలు, రాజమండ్రిలోని సంస్థ ప్రధాన కార్యాలయానికి చేరుకున్నారు. అప్పులు చేసి మరీ డబ్బులు కట్టామని, ఇప్పుడు తమ పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బాధితుల ఫిర్యాదు మేరకు రాజమండ్రి త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అయితే నిందితుడు మోహన్ కృష్ణకు రాజకీయ అండదండలు ఉన్నాయని, అందుకే తాము నష్టపోయే ప్రమాదం ఉందని బాధితులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఈ విషయంలో జోక్యం చేసుకుని తమకు న్యాయం చేయాలని సొమ్మును తిరిగి ఇప్పించాలని మహిళలు డిమాండ్ చేస్తున్నారు.

# అమరావతి కల సాకారం..

## రాష్ట్రపతి ఆమోదం పై లోకేశ్ భావోద్వేగ ట్వీట్






ఏపీ న్యూస్, 07 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాజధాని విషయంలో గత పదేళ్లుగా కొనసాగుతున్న ఉత్కంఠ కి తెరపడింది. అమరావతిని రాష్ట్ర ఏకై, శాశ్వత రాజధానిగా గుర్తిస్తూ పార్లమెంటు ఆమోదించిన 'ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ (సవరణ) చట్టం-2026 కు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అధికారికంగా ఆమోదముద్ర వేశారు. సోమవారం (ఏప్రిల్ 6) రాత్రి కేంద్ర ప్రభుత్వం ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ను కూడా విడుదల చేసింది. ఈ చారిత్రాత్మక పరిణామంపై రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేస్తూ సోషల్ మీడియా వేదికగా భావోద్వేగంతో కూడిన సందేశాన్ని పంచుకున్నారు.

"ఈ రోజు ప్రతి ఆంధ్రప్రదేశ్ పౌరుడికి ఒక చారిత్రాత్మక దినం. గౌరవనీయులైన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఏపీ పునర్వ్యవస్థీకరణ సవరణ చట్టం-2026 కు ఆమోదం తెలపడంతో, మన రాజధాని కల అధికారికంగా నిజమైంది" అని లోకేశ్ పేర్కొన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం దార్శనికతతో మద్దతు అందించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పార్లమెంటులో ఈ బిల్లుకు మద్దతు తెలిపిన ఎంపీలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ముఖ్యంగా అమరావతి కోసం భూములిచ్చి, గత ఐదేళ్లుగా అనేక కష్టాలను ఓర్చి పోరాడిన రైతుల త్యాగాన్ని లోకేశ్ కొనియాడారు. "అమరావతి రైతుల సహనం, త్యాగం, నిబద్ధత వల్లే ఈ అద్భుత విజయం సాధ్యమైంది. వారికి నా ప్రత్యేక సెల్యూట్. మనమందరం కలిసి ఈ విజయాన్ని సాధించాం" అని ఆయన ట్వీట్ చేశారు. ఈ చట్టం అమల్లోకి రావడంతో, 2014 పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 5(2) సవరించబడింది, దీని ప్రకారం ఇకపై అమరావతి ఆంధ్రప్రదేశ్ కు శాశ్వత రాజధానిగా చట్టబద్ధత పొందింది. ఈ విజయం రాష్ట్ర అభివృద్ధికి పునాది అని లోకేశ్ ఆకాంక్షించారు.

# భారీగా బయటపడ్డ అక్రమాస్తులు

## దేవదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ శాంతి అరెస్ట్




ఏపీ న్యూస్, 07 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): ఆంధ్రప్రదేశ్ దేవదాయ శాఖలో అవినీతి తిమింగలాలపై ఏసీబీ పంజా విసిరింది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శాంతిని ఏసీబీ అధికారులు మంగళవారం అరెస్ట్ చేశారు. గత కొంతకాలంగా ఆమెపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో పక్కా ఆధారాలతో దాడులు నిర్వహించిన అధికారులు, భారీగా అక్రమ ఆస్తులను గుర్తించారు. మంగళవారం ఉదయం నుంచే శాంతి నివాసం, ఆమెకు సంబంధించిన వివిధ ప్రాంతాల్లో ఏసీబీ బృందాలు ఏకకాలంలో సోదాలు చేపట్టాయి. సుమారు 10 గంటల పాటు నిరంతరాయంగా సాగిన ఈ తనిఖీల్లో విస్తుపోయే నిజాలు బయటపడ్డాయి. సోదాల్లో పెద్ద మొత్తంలో బంగారు ఆభరణాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పలు ప్రాంతాల్లో ఉన్న విలువైన భూములు, ఇళ్లు, ప్లాట్లకు సంబంధించిన డాక్యుమెంట్లను ఏసీబీ సీజ్ చేసింది. వీటి విలువ బహిరంగ మార్కెట్లో కోట్లాది రూపాయలు ఉంటుందని అంచనా. బ్యాంకు ఖాతాలు, లాకర్లు, ఇతర పెట్టుబడులకు సంబంధించిన కీలక పత్రాలను కూడా అధికారులు సేకరించారు.

సోదాలు ముగిసిన అనంతరం, తాడేపల్లిలోని ఆమె నివాసం వద్దే శాంతిని అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు, రాత్రి వేళ ఆమెను ఏసీబీ ప్రత్యేక కోర్టుకు తరలించారు. విచారణ నిమిత్తం ఆమెను రిమాండ్‌కు కోరనున్నట్లు సమాచారం. ఒక ఉన్నతస్థాయి అధికారి ఇలా అక్రమ ఆస్తుల కేసులో పట్టుబడటం దేవదాయ శాఖలో తీవ్ర చర్చనీయాంశమైంది. భక్తుల సొమ్మును, ఆలయ భూములను రక్షించాల్సిన అధికారిణి.. తన పదవిని అడ్డం పెట్టుకుని ఇంతలా అక్రమాలకు పాల్పడటంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ కేసులో ఇంకా ఎవరెవరి ప్రమేయం ఉందనే కోణంలో ఏసీబీ ఆరా తీస్తోంది.

# తప్పుడు రాతలు రాస్తే ఆఫీస్‌లు తగలబెడతాం : ఆర్కే రోజా మాస్ వార్నింగ్



ఏపీ న్యూస్, 07 ఏప్రిల్ (క్రాంతి న్యూస్):ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఎండీ రాధాకృష్ణ వ్యాఖ్యలను నిరసిస్తూ తిరుపతిలో వైసీపీ నేతలు తీవ్ర ఆందోళన చేపట్టారు. మాజీ మంత్రి ఆర్కే రోజా, భూమన కరుణాకర్ రెడ్డి తదితరుల ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసనలో ఆంధ్రజ్యోతి పత్రికా ప్రతులను దహనం చేశారు. ఈ క్రమంలో పోలీసులకు, వైసీపీ నేతలకు మధ్య ఉద్రిక్తత నెలకొంది. ఈ సందర్భంగా ఆర్కే రోజా మాట్లాడుతూ.. రాధాకృష్ణపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జర్నలిజం ముసుగులో ఆయన చంద్రబాబుకు బ్రోకర్‌గా వ్యవహరిస్తూ వేల కోట్లు సంపాదించారని మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీ నేతల కుటుంబ సభ్యులపై, మహిళలపై పిచ్చి కూతలు కూస్తూ.. తప్పుడు రాతలు రాస్తే చూస్తూ ఊరుకోబోమని, ఆంధ్రజ్యోతి ఆఫీసులను తగలబెడతామని తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. తాము సంస్కారంతో ఆగుతున్నామని, తిట్టడం మొదలుపెడితే చంద్రబాబు, పవన్ కల్యాణ్, మంత్రులు రోడ్లపై తిరగలేరని స్పష్టం చేశారు.

రాయలసీమ ద్రోహి చంద్రబాబు..

సీఎం చంద్రబాబు రాయలసీమకు వెన్నుపోటు పొడిచారని రోజా విమర్శించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు రూ.2 వేల కోట్లు ఖర్చు చేయలేని ఆయన, అమరావతికి మాత్రం రూ.2 లక్షల కోట్లు ఎలా ఖర్చు చేస్తారని ప్రశ్నించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో చీకటి ఒప్పందం చేసుకుని రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టారని ఆరోపించారు. 87 శాతం పూర్తయిన రాయలసీమ ప్రాజెక్టును నిలిపివేయడం ఈ ప్రాంత ప్రజల గొంతు కోయడమేనని, దీని పూర్తి కోసం మహా ఉద్యమం చేపట్టాలని ఆమె పిలుపునిచ్చారు.

KR TV మన క్రాంతి ఇది వాస్తవ పత్రిక...



## ఎనుముల తిరుపతి రెడ్డి చేతుల మీదుగా సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కుల పంపిణి

### గుండుమాల్. మండలానికి చెందిన 18 మందికి లబ్ధి




నారాయణపేట., 07 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎనుముల తిరుపతి రెడ్డి చేతుల మీదుగా కొడంగల్ (కాడ) కార్యాలయంలో (సి.ఎం.ఆర్.ఎఫ్) చెక్కుల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుండుమాల్ మండలానికి చెందిన 18 మంది లబ్ధిదారులు చెక్కులు అందుకున్నారు. ఈ కార్యక్రమానికి కాడ వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గుండుమాల్ నుండి డిప్యూటీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గుండుమాల్ మండల అధ్యక్షులు విక్రమ్ రెడ్డి, నారాయణపేట జిల్లా గ్రంథాలయాల చైర్మన్ వార్ల విజయ్ కుమార్, మధుకర్ రావ్, ఏ.కె. ఫౌండర్ అంజయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## బీరంగూడ అభివృద్ధికి కృషి చేద్దాం -అధ్యక్షులు అదెల్లి రవీందర్



పటాన్ చెరు, 07 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): సంగారెడ్డి జిల్లా బీరంగూడలో గ్రామ అభివృద్ధి పై దృష్టి సారించాలని బీరంగూడ అధ్యక్షులు అదెల్లి రవీందర్ అన్నారు. బీరంగూడ డివిజన్‌లో ఉన్న అనేక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించేందుకు గ్రామస్తుల సహకారంతో ముందుకు సాగుదామని ఆయన పేర్కొన్నారు. బీరంగూడ కమిటీ అధ్యక్షులు అదెల్లి రవీందర్ అధ్యక్షతన కమిటీ సమావేశం బీరంగూడ కమ్యూనిటీ హాల్‌లో జరిగింది. ఈ సమావేశంలో గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. త్వరలోనే అధికారులను, ప్రజాప్రతినిధులను కలిసి సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో గ్రామ పెద్దలు, మాజీ కౌన్సిలర్ ఎడ్ల రమేష్, ప్రకాష్ రెడ్డి, ఉపాధ్యక్షులు సత్యనారాయణ, కిష్టయ్య, ప్రధాన కార్యదర్శి వీరేశం, కార్యదర్శి బంటు రమేష్, దండు జ్ఞానేశ్వర్, కోశాధికారి బంటు శివ, మాకం మల్లేష్, బంటు ప్రవీణ్, ఎడ్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పటాన్‌చెరు నియోజకవర్గంలో లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ: కాటా శ్రీనివాస్ గౌడ్



పటాన్ చెరు, 07 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): పటాన్‌చెరు నియోజకవర్గానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ తన నివాసంలో అందజేశారు. మొత్తం 18 మంది లబ్ధిదారులకు రూ.7,29,000 మొత్తాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం స్థానిక నాయకులు, ప్రజల సమక్షంలో జరిగింది. ఈ సందర్భంగా కాటా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయ నిధి వైద్య అత్యవసర పరిస్థితుల్లో ఉన్న కుటుంబాలకు ఎంతో ఉపయుక్తమని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ సహాయం అందేలా కృషి చేస్తామని, ప్రజల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. లబ్ధిదారులు తమకు అందిన సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు.

## కిండర్ గార్డెన్ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుక



ఖమ్మం, 07 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): ఖమ్మం అర్బన్ త్రీ టౌన్ ఏరియా లో గల, మాంట్‌ఫోర్ట్ హై స్కూల్‌లో కిండర్ గార్డెన్ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుక మంగళవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం పాఠశాల ప్రాంగణంలో ఆనందోత్సాహాల మధ్య జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ జాన్ పాల్ హాజరై, విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారుల విద్యా ప్రయాణంలో కిండర్ గార్డెన్ దశ ఎంతో ముఖ్యమని, భవిష్యత్తులో వారు ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ వేడుక పిల్లల జీవితంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచిందని . విద్యార్థులు గ్రాడ్యుయేషన్ క్యాప్స్ ధరించి తమ ప్రతిభను ప్రదర్శించగా, తల్లిదండ్రులు ఆనందభాష్పాలతో ఈ వేడుకను ఆస్వాదించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బ్రదర్ జోష్ , ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అనాథ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన ఎండీర్ ఫౌండేషన్



పటాన్ చెరు, 07 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): పట్టణంలో మానవత్వానికి ప్రతీకగా నిలిచే సంఘటన చోటుచేసుకుంది. వర్కింగ్ హాస్టల్‌లో నివసిస్తూ, స్థానిక టిఫిన్ సెంటర్‌లో పనిచేస్తున్న కర్ల సతీష్ (సుమారు 45 సంవత్సరాలు) అనే వ్యక్తి గుండె నొప్పితో ఆకస్మికంగా మృతి చెందారు. ఆధార్ కార్డు ఆధారంగా ఆయన వరంగల్‌కు చెందినవారని గుర్తించిన పోలీసులు, కుటుంబ సభ్యులను గుర్తించేందుకు వారం రోజులపాటు ప్రయత్నాలు చేశారు. అయినప్పటికీ ఎవరూ ముందుకు రాకపోవడంతో, అంత్యక్రియల నిర్వహణ కోసం ఎండీర్ ఫౌండేషన్‌ను సంప్రదించారు. మనిషికి చివరి వీడ్కోలు గౌరవప్రదంగా ఉండాలని భావించిన ఎండీర్ ఫౌండేషన్ సభ్యులు, సతీష్‌ను తమ కుటుంబ సభ్యుడిగా భావించి అన్ని కార్యక్రమాలను నిర్వహించి, గౌరవంతో అంత్యక్రియలు పూర్తి చేశారు. సమాజంలో మానవ సంబంధాలు క్రమంగా తగ్గుతున్న ఈ సమయంలో, ఎండీర్ ఫౌండేషన్ చేపట్టిన ఈ సేవా కార్యక్రమం మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది. “తనవారు లేకపోయినా మనవాళ్లు ఉన్నారు” అనే సందేశాన్ని మరోసారి చాటిచెప్పింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు మధు, సభ్యులు మనోజ్, ఆరిఫ్, ఖాజా పాల్గొన్నారు.

## కెపిహెచ్ బి ఏడవ ఫేస్ లోని గీతాంజలి మోడల్ హైస్కూల్లో గ్రాడ్యుయేషన్ డే సంబరాలు





కూకట్ పల్లి , 07 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): కేపీహెచ్ బి కాలనీ గీతాంజలి మోడల్ హైస్కూల్లో గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్ లు ఘనంగా జరిగినాయి ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ రవిబాబు మాట్లాడుతూ మా స్కూల్లో ఎటువంటి సెలబ్రేషన్స్ ఉన్న వాటిని తూచ తప్పకుండా నిర్వహిస్తుంటాము అలాగే విద్యార్థులకు క్రమశిక్షణ తల్లిదండ్రులతోటి అలాగే గురువులు మరియు పెద్దలు తోటి ఎలా నడుచుకోవాలో టీచర్స్ ఎంతో బాధ్యతగా చెప్పడం జరుగుతున్నది అలాగే గ్రాడ్యుయేషన్ డే సందర్భముగా సెలబ్రేషన్స్ జరుపుతున్నాము ఈ సెలబ్రేషన్ లో విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను ఆహ్వానించి విద్యార్థులకు సర్టిఫికెట్ మరియు మెమొంట్ అందజేయడం జరిగినది అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్స్ అలాగే విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొనడం జరిగినది.

## పదో వార్డులో నీటి సమస్యను పరిష్కరిస్తా

### సొంత ఖర్చులతో బోరు వేయించిన వార్డు కౌన్సిలర్ ముద్దసాని సురేష్



తొర్రూరు, 07 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని పదవ వార్డులో నీటి సమస్య లేకుండా పరిష్కరిస్తానని పదో వార్డు కౌన్సిలర్ ముద్దసాని సురేష్ తెలిపారు. వార్డులోని గడి పక్కన ప్రజలు నీళ్లకు ఇబ్బంది పడుతున్నారు అని తెలిసి తన సొంత ఖర్చులతో మంగళవారం బోరు వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వేసవి దృష్ట్యా ప్రజలకు నీటి సమస్య లేకుండా కృషి చేస్తానని తెలిపారు. వార్డులో అభివృద్ధి పనులను ఒక్కొక్కటిగా చేసుకుంటూ వెళ్తానని హామీ ఇచ్చారు . ఈ సందర్భంగా వార్డు ప్రజలు సురేష్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు ఉప్పల్ రెడ్డి,రాంరెడ్డి,మోహన్ రెడ్డి, నర్సింగోజు భగవంతయ్య, గూడ శ్రీనివాస్,నర్సింగోజు నరసింహాచారి,ఆకారపు సురేష్, నర్సింగోజు విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణి లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలు




ఖమ్మం, 07 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): స్థానిక త్రివేణి ఉన్నత పాఠశాలలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ, ఆహారపు అలవాట్లు వాటి పర్యవసానాలు గురించి వివరిస్తూ, పిల్లలు అంతా కూడా జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలని, మనం తీసుకునే కూరగాయలు కానీ, పండ్లు కాని, ఒకటికి రెండుసార్లు కడిగి వాడుకోవాలని సూచించారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ జంక్ ఫుడ్ కు దూరంగా ఉంటూ, ఇంటి భోజనాన్ని తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లలు వివిధ రకాల ఆహార పదార్థాలను ప్రదర్శించారు. అలాగే పిల్లలు ఇకనుంచి జంక్ ఫుడ్ కు దూరంగా ఉంటామని, అందుబాటులో ఉండే పండ్లు కూరగాయలు, ఆకుకూరలు వాడతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా, స్వప్న, క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలి : బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్,



కుత్బుల్లాపూర్, 07 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): సూరారం డివిజన్ 129 సంజయ్ గాంధీ నగర్ లోని మారుతి మెడికల్ హాల్ వద్ద పుప్పాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మల్లారెడ్డి హాస్పిటల్ సౌజన్యంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్, ముఖ్యఅతిథిగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటు ద్వారా పేద ప్రజలకు సేవలను అందిస్తున్న పుప్పాల ఫౌండేషన్ డైరెక్టర్ డివిజన్ ప్రెసిడెంట్ పుప్పాల భాస్కర్, మల్లారెడ్డి ఇన్స్టిట్యూట్స్ యాజమాన్యానికి నా అభినందనలు, ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిరుపేదలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న వారికి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సిద్దిక్, సీనియర్ నాయకులు మధుమోహన్, ఫెరోజ్, సాజిత్, ప్రశాంత్, బషీరుద్దీన్, ప్రభుదాస్, రవి, ముకుందం, ప్రభుదాస్, కోల శ్రీకాంత్, హేమలతా రెడ్డి, లావణ్య, ధనలక్ష్మి, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆర్టీసీ లక్ష్మీనారాయణ, భద్రప్ప, సంజీవరెడ్డి, వరప్రసాద్, అనిల్, రవితేజ, సుమన్, సత్యనారాయణ, అశోక్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## బాచుపల్లి హజ్రత్ సయ్యద్ జీతే ఫిర్ దర్గా సందర్శించిన దొడ్ల వెంకటేష్ గౌడ్



ఆల్విన్ కాలనీ, 07 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): బాచుపల్లిలో ఉన్న హజ్రత్ జితే పీర్ దర్గా గంధ మహోత్సవం సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధి లోని ఎన్టీఆర్ నగర్ మరియు కేటీఆర్ నగర్ కాలనీల నుండి ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో సోమవారం రాత్రి ర్యాలీగా వెళ్లి చాదర్ సమర్పించే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ శాండల్ షరీఫ్ ముబారక్ ఉత్సవాలకు వెళుతున్న ముస్లిం సోదరులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. మన డివిజన్ లో కుల మతాలకు అతీతంగా అందరూ అన్ని పండగలు కలిసి చేసుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో పోశెట్టిగౌడ్, షౌకత్ అలీ మున్నా, మల్లేష్, సమ్మద్, పెద్ద ఖాజా, చిన్న ఖాజా, బాబాన్, గౌస్, ఖలీమ్, నాగరాజు, సాయి, మెహబూబ్, ఇర్ఫాన్, కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పట్టణ కార్యవర్గ సభ్యులు అంగరంగ వైభవంగా అల్లే సాయి కిరణ్ 15వ వివాహ మహోత్సవ వేడుకలు




ఖమ్మం, 07 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): స్థానిక కాంగ్రెస్ నాయకుడు 48వ డివిజన్ లో తన స్వగృహం నందు, కాంగ్రెస్ పట్టణ కార్యవర్గ సభ్యులు అల్లె సాయికిరణ్ దంపతుల, 15వ వివాహ మహోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి, 48వ డివిజన్ ప్రజలు సాయికిరణ్ బంధువులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు బోజడ్ల సత్యనారాయణ, నాళం సతీష్, ధనాల రమణ, పత్తికొండ శ్రీను, జహీర్, శంషుద్దీన్, శాసనాల తరుణ్, కిషోర్, సారంగపాణి, దొంతగాని హరీష్, వంశీ, సైదులు, రామకృష్ణ, కొయ్య బాలాజీ, యువ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అల్లే సాయికిరణ్ మాట్లాడుతూ, ఇంత పెద్ద ఎత్తున వచ్చిన తమ 48 వ డివిజన్ ప్రజలకు, కాంగ్రెస్ నాయకులకు, ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేసినారు. ఎప్పుడు ప్రజల మధ్యలో ఉండి ప్రజా సమస్యలు తెలుసుకుని, వాటిని వెంటనే పరిష్కరించడానికి, ఖమ్మం మంత్రి తుమ్మల ఆశీస్సులతో ఎప్పుడు వారి అండదండతో, డివిజన్ ప్రజా సమస్యలు తీర్చుకుంటూ, వస్తున్నానని భవిష్యత్తులో ప్రజల దీవెనలు తుమ్మల నాగేశ్వరావు దీవెనలు నాతోనే ఉండాలని, ఈ సందర్భంగా వచ్చిన ప్రజానీకానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి ప్రత్యేక

## ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక లో భాగంగా, విశిష్ట సేవలకు సత్కారం అందుకున్న ఖమ్మం జిల్లా వైద్యులు




ఖమ్మం/హైదరాబాద్, 07 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): మంగళవారం హైదరాబాద్ లోని, రవీంద్రభారతిలో, ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా, విశిష్ట సేవలు అందించినందుకు, డి.సి.హెచ్.ఎస్ డా.రాజశేఖర్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పెనుబల్లి డా.ఎన్.కిరణ్ కుమార్, డా.బి. శివరామకృష్ణ, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కల్లూరు డా.రామ్ శరణ్ లు, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహా, వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా చొంతు, టీవీవీపీ కమీషనర్ డా.అజయ్ కుమార్ ల చేతులమీదుగా అవార్డుతోపాటు సత్కారం పొందారు.

# ప్రోటీన్లను అధికంగా తీసుకుంటే కిడ్నీలకు నష్టమే..

## ఏం జరుగుతుందంటే..?



హెల్త్ న్యూస్, 07 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): ప్రోటీన్ శరీర నిర్మాణానికి అత్యంత అవసరమైన పోషక పదార్థం. ఇది కండరాల పెరుగుదల, కణజాలాల పునరుద్ధరణ, అలాగే శరీరంలోని అనేక కీలక విధులను సక్రమంగా నిర్వహించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. ఇటీవలి కాలంలో బరువు తగ్గడం, కండరాలను పెంచుకోవడం లేదా ఫిట్‌నెస్ లక్ష్యాల కోసం హై-ప్రోటీన్ డైట్‌లు విస్తృతంగా ప్రాచుర్యం పొందాయి. అయితే, అవసరానికి మించి ప్రోటీన్‌ను దీర్ఘకాలం తీసుకోవడం వల్ల కిడ్నీలపై ఒత్తిడిని పెంచే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కిడ్నీలు రక్తాన్ని శుద్ధి చేసి వ్యర్థాలను బయటకు పంపే ముఖ్య అవయవాలు. శరీరం ప్రోటీన్‌ను విభజించే సమయంలో నైట్రోజన్, యూరియా, క్రియాటినిన్ వంటి వ్యర్థ పదార్థాలు ఉత్పత్తి అవుతాయి. ఈ పదార్థాలను తొలగించేందుకు కిడ్నీలు ఎక్కువగా పనిచేయాల్సి వస్తుంది. ప్రోటీన్ తీసుకునే పరిమాణం పెరిగితే కిడ్నీలపై పడే పని కూడా పెరుగుతుంది. ఆరోగ్యవంతమైన కిడ్నీలు కొంతవరకు దీనిని తట్టుకోగలిగినా, దీర్ఘకాలంలో అధిక ప్రోటీన్ వినియోగం కిడ్నీ నష్టం కలిగించే అవకాశం ఉంది.

దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధి వచ్చే అవకాశం..

ఇప్పటికే కిడ్నీ సంబంధిత సమస్యలు ఉన్నవారికి హై-ప్రోటీన్ ఆహారం మరింత ప్రమాదకరం. ఎక్కువ ప్రోటీన్ తీసుకోవడం వల్ల కిడ్నీలు శుద్ధి చేయాల్సిన వ్యర్థాలు పెరుగుతాయి. ఇది కిడ్నీ పనితీరును మరింత దెబ్బతీసే అవకాశం ఉంటుంది. అందుకే దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధి ఉన్నవారికి వైద్యులు సాధారణంగా మితమైన ప్రోటీన్ తీసుకోవాలని సూచిస్తారు. ప్రస్తుతం ప్రోటీన్ పౌడర్లు, సప్లిమెంట్ల వాడకం పెరిగింది. ముఖ్యంగా బాడీ బిల్డింగ్ చేసే వారు వీటిని అధికంగా తీసుకునే సందర్భాలు కనిపిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రోటీన్ అధికంగా తీసుకోవడం వల్ల కిడ్నీ పనితీరు తగ్గిపోవడం, మూత్రంలో ప్రోటీన్ వెలువడటం (ప్రోటీన్యూరియా) వంటి సమస్యలు తలెత్తవచ్చు. అదనంగా డీహైడ్రేషన్, కిడ్నీ రాళ్లు, ఎలక్ట్రోలైట్ అసమతుల్యత వంటి సమస్యలు కూడా వచ్చే ప్రమాదం ఉంది.

వైద్యుల సలహా అవసరం..

కనుక హై-ప్రోటీన్ డైట్ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా కిడ్నీ వ్యాధిగ్రస్తులు, మధుమేహం లేదా అధిక రక్తపోటు ఉన్నవారు, వృద్ధులు, అలాగే ప్రోటీన్ సప్లిమెంట్లు వాడేవారు తప్పనిసరిగా వైద్యుల సలహా తీసుకోవాలి. ప్రోటీన్ శరీరానికి అవసరమైనప్పటికీ, దాన్ని సమతుల్యంగా తీసుకోవడం అత్యంత ముఖ్యం. వ్యక్తి బరువు, జీవనశైలి, శారీరక శ్రమను బట్టి రోజువారీ ప్రోటీన్ అవసరం మారుతుంది. కూరగాయలు, పండ్లు, ధాన్యాలు, మంచి కొవ్వులు వంటి ఇతర పోషకాలతో కూడిన సమతుల ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. కిడ్నీ ఆరోగ్యాన్ని కాపాడేందుకు పరీక్షలు చేయించుకోవడం కూడా అవసరం. ముఖ్యంగా క్రియాటినిన్, eGFR, మూత్ర పరీక్షలు చేయించుకోవడం ద్వారా కిడ్నీ పనితీరును అంచనా వేయవచ్చు. హై-ప్రోటీన్ డైట్ తీసుకునే వారు ఈ పరీక్షలను తప్పనిసరిగా చేయించుకోవడం మంచిది. మొత్తానికి ప్రోటీన్ అవసరం ఉన్నప్పటికీ అధికంగా తీసుకోవడం కిడ్నీలకు హానికరం కావచ్చని వైద్యులు సూచిస్తున్నారు.

# ఆరోగ్యానికి తంగేడు



హెల్త్ న్యూస్, 07 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): తంగేడు.. తెలంగాణ ఒడిలో మొలిచే మొక్క, బతుకమ్మలో మెరిసే పువ్వు. తెలంగాణ సంస్కృతితో పెనవేసుకున్న తంగేడు మన ఆరోగ్యానికి ఎంతగానో తోడ్పాటు అందిస్తుంది. దీని శాస్త్రీయ నామం సెన్నా ఆరిక్యులేటా. ఆయుర్వేదంలో దీనిని ఆవార్తకి అని పిలుస్తారు. ఈ మొకలోని ఆకులు, బెరడు, వేర్లు అన్నీ ఔషధ గుణాలు కలిగి ఉంటాయి. పూలలో ఉండే ప్రత్యేక రసాయనాలు రక్తంలోని గ్లూకోజ్ స్థాయిలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. వీటిలో ఉండే ఫ్లేవనాయిడ్లు, సపోనిన్లు శరీరంలో ఇన్సులిన్ ఉత్పత్తిని పెంచడానికి దోహదం చేస్తాయి. మనం ఆహారం తీసుకున్నప్పుడు శరీరంలో గ్లూకోజ్ ఉత్పత్తి అవుతుంది. దీనిని కణాలకు చేరవేయడానికి ప్యాంక్రియాస్ గ్రంథి ఇన్సులిన్‌ను విడుదల చేస్తుంది.

షుగర్ వ్యాధి ఉన్నవారిలో ఈ ఇన్సులిన్ ఉత్పత్తి తగ్గడం, ఉత్పత్తి అయినా శరీరం సరిగ్గా వాడుకోలేకపోతుంది. ఆ సమయంలో తంగేడు పూలలోని యాంటి ఆక్సిడెంట్లు ప్యాంక్రియాస్‌లోని బీటా కణాలను రక్షిస్తాయి. దీనివల్ల ఇన్సులిన్ ఉత్పత్తి పెరుగుతుంది. తిన్న ఆహారం త్వరగా జీర్ణమై గ్లూకోజ్‌గా మారితే రక్తంలో చకెర స్థాయులు అమాంతం పెరుగుతాయి. అదే, తంగేడు పూల కషాయం తాగడం వల్ల ఈ ప్రక్రియ నెమ్మదిస్తుంది. కార్బోహైడ్రేట్లు గ్లూకోజ్‌గా మారే వేగాన్ని అదుపు చేయడంలో తంగేడు సహకరిస్తుంది.



ఈ పూలను ఎండబెట్టి పొడిగా చేసుకుని వాడుకోవచ్చు. లేదా తాజా పూలతో కషాయం తయారు చేసుకోవచ్చు. ఒక గ్లాసు నీటిలో కొన్ని తంగేడు పూలు వేసి బాగా మరిగించాలి. ఆ నీరు సగం అయ్యే వరకు మరిగించి, వడకట్టి పరగడుపున తాగితే మంచి ఫలితం ఉంటుంది. మారెట్లో తంగేడు పూల పొడి కూడా లభిస్తుంది. అయితే దీనిని వాడే ముందు వైద్యులను సంప్రదించడం తప్పనిసరి.

వేడిని తగ్గిస్తుంది: తంగేడు పూలకు శరీరంలోని అధిక వేడిని తగ్గించే గుణం ఉంది. సాధారణంగా షుగర్ వ్యాధి ఉన్నవారికి మూత్ర విసర్జన సమస్యలు, మంట వంటివి ఎకువగా ఉంటాయి. తంగేడు పూల కషాయం తీసుకోవడం వల్ల మూత్రనాళాల ఇన్ఫెక్షన్లు తగ్గడంతో పాటు శరీరం చల్లబడి, జీర్ణక్రియ కూడా మెరుగుపడుతుంది.

కొలెస్ట్రాల్‌పై దాడి: మధుమేహంతో బాధపడేవారికి గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఎకువగా ఉంటుంది. తంగేడు పూలలో ఉండే సమ్మేళనాలు శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయులను తగ్గించడంలో సాయపడతాయి. రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోకుండా కాపు కాస్తాయి.

మన రుగ్మతలను నయం చేసే ఎన్నో మొక్కలు మన చుట్టూనే ఉన్నాయి. తంగేడు కూడా అలాంటి ఒక సహజ సిద్ధమైన ఔషధమే. అయితే ఏదైనా అతిగా వాడితే ప్రమాదమే అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. షుగర్ నియంత్రణకు ఇది మంచి సహాయకారిగా పనిచేస్తుంది. అయితే, వైద్యుల సలహా లేకుండా సొంతంగా ప్రయోగాలు చేయకూడదనే విషయాన్ని విస్మరించకండి.

## రూ.25 కోట్ల ప్లేయర్ గ్రీన్ పై తీవ్ర స్థాయిలో విమర్శలు




స్పోర్ట్స్ న్యూస్, 07 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): ఐపీఎల్ 2026 మినీ వేలం సందర్భంగా ఆస్ట్రేలియా ఆటగాడు కామెరాన్ గ్రీన్ భారీ ధర పలికిన సంగతి తెలిసిందే. అతన్ని రూ. 25.20 కోట్లు పెట్టి మరీ, కేకేఆర్ సొంతం చేసుకుంది. వేలంలో భారీ ధర పలికిన కామెరాన్ గ్రీన్, టోర్నమెంట్లో మాత్రం పెద్దగా రాణించడం లేదు. అత్యంత దారుణంగా విఫలమౌతూ వస్తున్నాడు. ఇప్పటి వరకు మూడు మ్యాచ్ ల్లో ఆదే అవకాశం కామెరాన్ గ్రీన్ కు వచ్చింది. అయితే ఈ మూడు ఇన్నింగ్స్ లలో మొత్తం 30 పరుగులు కూడా దాటలేదు.

మొదటి మ్యాచ్ లో 18 పరుగులు చేసిన గ్రీన్, ఆ తర్వాత రెండు, నిన్న పంజాబ్ పైన నాలుగు పరుగులు మాత్రమే చేసి ఔట్ అయ్యాడు. బ్యాటింగ్ లో విఫలమవుతున్న గ్రీన్, బౌలింగ్ చేయడం లేదు. గాయం కారణంగా క్రికెట్ ఆస్ట్రేలియా బౌలింగ్ చేయకూడదని ఆదేశాలు ఇచ్చిందట. అందుకే బంతిని అస్సలు ముట్టుకోవడం లేదు కామెరాన్ గ్రీన్. దీంతో గ్రీన్ ను కొనుగోలు చేయడం దండగే, అంటూ దారుణంగా ట్రోలింగ్ చేస్తున్నారు కేకేఆర్ ఫ్యాన్స్. రాబోయే మ్యాచ్ లోనైనా కేకేఆర్ గెలవాలంటే గ్రీన్ ఫామ్ లోకి రావడం అని అనివార్యమని విశ్లేషకులు చెబుతున్నారు. మరి గ్రీన్ ఎలా ఆడతాడో చూడాలి.

## సీఎస్కే ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్.. ధోనీ వస్తున్నాడు?



స్పోర్ట్స్ న్యూస్, 07 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): ఐపీఎల్-2026లో వరుసగా మూడు ఓటములు చెందిన చెన్నయ్ సూపర్ కింగ్స్‌కు గుడ్ న్యూస్. వచ్చే మ్యాచ్‌కు ఆ జట్టు దిగ్గజ ప్లేయర్ ఎం.ఎస్ ధోనీ అందుబాటులోకి రానున్నట్టు తెలుస్తోంది. పిక్క కండరాల గాయంతో ధోనీ తొలి మూడు మ్యాచ్‌లకు దూరమైన విషయం తెలిసిందే. అతను రెండు వారాలపాటు అందుబాటులో ఉండడని సీఎస్కే ఆరంభంలోనే తెలిపింది. అయినప్పటికీ అతను ట్రైనింగ్ సెషన్స్‌లో పాల్గొంటున్నాడు. అయితే, అతని విషయంలో రిస్క్ తీసుకోవద్దని ఫ్రాంచైజీ భావిస్తోంది. వచ్చే రెండు రోజుల్లో అతనికి ఫిట్‌నెస్ టెస్టు నిర్వహించనున్నట్టు సమాచారం. అందులో ఫిట్‌గా తేలితే ఈ నెల 11న ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగే మ్యాచ్ ధోనీ ఆడటం ఖాయమేనని సంబంధిత వర్గాలు తెలిపాయి. వరుస పరాజయాలతో నైరాశ్యంలో ఉన్న జట్టుకు ధోనీ రాక ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. అలాగే, సౌతాఫ్రికా యువ బ్యాటర్ డెవాల్డ్ బ్రెవిస్ కూడా పక్కెటెముకల గాయంతో ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. అతను కూడా ఢిల్లీతో మ్యాచ్‌కు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని సీఎస్కే హెడ్ కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ వెల్లడించాడు. 'వచ్చే గేముకు బ్రెవిస్ సిద్ధంగా ఉంటాడని ఆశిస్తున్నాం. మాకు ఇంకా ఐదు రోజుల గ్యాప్ ఉంది. అతను ఆడతాడనే అనుకుంటున్నాం.'అని ఫ్లెమింగ్ తెలిపాడు.

## ఆస్ట్రేలియా దిగ్గజ క్రికెటర్ డేవిడ్ వార్నర్ అరెస్ట్




స్పోర్ట్స్ న్యూస్, 07 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ చిక్కుల్లో పడ్డాడు. మద్యం మత్తులో కారు నడుపుతూ పోలీసులకు పట్టుబడటంతో ఆయనను అరెస్ట్ చేశారు. సిడ్నీలోని మారుబ్రా ప్రాంతంలో మంగళవారం ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. న్యూ సౌత్ వేల్స్ పోలీసులు నిర్వహించిన సాధారణ తనిఖీల్లో భాగంగా డేవిడ్ వార్నర్ కారును ఆపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్ష నిర్వహించగా, వార్నర్ రక్తంలో ఆల్కహాల్ శాతం పరిమితి కంటే రెట్టింపు స్థాయిలో ఉన్నట్లు తేలింది. దీంతో నిబంధనలను అతిక్రమించినందుకు పోలీసులు వెంటనే వార్నర్‌ను అరెస్ట్ చేసి మారుబ్రా పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం ఆయనను వ్యక్తిగత షూరిటీపై విడుదల చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో అభియోగాలు ఎదుర్కొంటున్న డేవిడ్ వార్నర్, వచ్చే నెల మే 7, 2026న సిడ్నీలోని డౌనింగ్ సెంటర్ లోకల్ కోర్టుకు హాజరుకావాల్సి ఉంటుంది. ఈ నేరానికి గానూ ఆయన డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడంతో పాటు భారీ జరిమానా విధించే అవకాశం ఉంది.

పీఎస్ఎల్ మధ్యలో సిడ్నీకి..

ప్రస్తుతం పాకిస్తాన్ సూపర్ లీగ్ లో కరాచీ కింగ్స్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న వార్నర్, మ్యాచ్‌ల మధ్య కొద్దిరోజుల విరామం దొరకడంతో తన స్వస్థలమైన సిడ్నీకి వెళ్లారు. ఈ సమయంలోనే ఈ అవాంఛనీయ ఘటన చోటుచేసుకుంది. ఆస్ట్రేలియా క్రికెట్ చరిత్రలో అత్యుత్తమ ఓపెనర్లలో ఒకరిగా పేరుగాంచిన వార్నర్, ఇలాంటి వివాదంలో చిక్కుకోవడం క్రీడా వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## 3 మ్యాచ్ లలో వివాదాలు..సన్ రైజర్స్ షాకింగ్ నిర్ణయం



స్పోర్ట్స్ న్యూస్, 07 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): ఐపీఎల్ టోర్నమెంట్ లో హైదరాబాద్ జట్టుకు వరుసగా ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. అంపైర్లు తీసుకుంటున్న నిర్ణయాలు హైదరాబాద్ కొంప ముంచుతున్నాయి. ఇప్పటి వరకు సన్ రైజర్స్ ఆడిన 3 మ్యాచ్ లలో కూడా మూడు వివాదాస్పద నిర్ణయాలు తీసుకున్నారు అంపైర్లు.. మొదట బెంగళూరుతో జరిగిన మ్యాచ్ సందర్భంగా క్లాసెన్ క్యాచ్ ను సాల్ట్ పట్టుకోవడం వివాదంగా మారింది. అయినప్పటికీ ఔట్ గా ప్రకటించారు. ఇక రెండో మ్యాచ్ కేకేఆర్ తో జరగగా, ఆ సందర్భంగా అభిషేక్ శర్మ క్యాచ్ ను వరుణ్ చక్రవర్తి నేలకు తాకిన తర్వాత పట్టుకున్నాడు.

లక్నో పైన ఐదు పరుగుల పెనాల్టీ

అయినప్పటికీ థర్డ్ అంపైర్ మరోసారి తప్పుడు నిర్ణయం తీసుకున్నారు. ఇక హైదరాబాద్, లక్నో మధ్య ఆదివారం మ్యాచ్ జరిగింది. ఈ సందర్భంగా రిషబ్ పంత్ కొట్టిన బాల్ బౌండరీ లైన్ దాటకముందు అవేశ్ ఖాన్ తన బ్యాట్ తో లోపలికి కొట్టాడు. అంపైర్లు సరిగ్గా నిర్ణయం తీసుకుంటే లక్నో పైన ఐదు పరుగుల పెనాల్టీ పడేది. ఫలితంగా హైదరాబాద్ విజయం సాధించేదని అంటున్నారు. ఇక్కడ కూడా అంపైర్ తీసుకున్న తప్పుడు నిర్ణయం కారణంగా హైదరాబాద్ కు నష్టం జరిగిందని అంటున్నారు. అయితే ఈ మూడు సంఘటనలపై బీసీసీఐకి ఫిర్యాదు చేసేందుకు కావ్య మారన్ సిద్ధమయ్యారని అంటున్నారు.

# ఆసియా బాక్సింగ్‌లో కాంస్యం సాధించిన నిఖత్ జరీన్

స్పోర్ట్స్ న్యూస్, 07 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): మంగోలియాలో జరుగుతున్న ఏసియన్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో భారత స్టార్ బాక్సర్, తెలంగాణ అమ్మాయి నిఖత్ జరీన్ కాంస్య పతకంతో సరిపెట్టింది. బంగారు పతక అంచనాలతో బరిలోకి దిగిన ఆమె ఫైనల్ చేరుకోలేకపోయింది. 51 కేజీల కేటగిరీలో పోటీపడిన నిఖత్ సెమీస్‌లో పరాజయం పాలైంది. సోమవారం జరిగిన మ్యాచ్‌లో పారిస్ ఒలింపిక్స్ గోల్డ్ మెడలిస్ట్ వు యు(చైనా) చేతిలో 5-0 తేడాతో ఓడిపోయింది. 75 కేజీల కేటగిరీలో టోక్యో ఒలింపిక్స్ బ్రాంజ్ మెడలిస్ట్ లవ్లీనా బోర్గోహైన్ కూడా కాంస్యంతోనే సరిపెట్టింది. సెమీస్‌లో ఉజ్బెకిస్తాన్ బాక్సర్ అజిజా జోకిరోవా చేతిలో 5-0 తేడాతో పరాజయం పాలైంది. అంకుషిత బోరో(65 కేజీలు), పూజ రాణి(80 కేజీలు)లు కూడా సెమీస్‌లో ఓడి బ్రాంజ్ మెడల్‌తోనే ఇంటిదారిపట్టారు.

స్వర్ణ పతక పోరుకు ముగ్గురు

ప్రీతి పవర్, ప్రియా, అరుంధతి చౌదరి మాత్రం సత్తాచాటారు. తమ విభాగాల్లో ఫైనల్‌కు చేరుకుని గోల్డ్ మెడల్‌పై కన్నేశారు. 54 కేజీల కేటగిరీలో ప్రీతి సెమీస్‌లో పారిస్ ఒలింపిక్స్ కాంస్య పతక విజేత ఏజీ ఇమ్‌ను 5-0తో మట్టికరిపించింది. 60 కేజీల కేటగిరీలో ప్రియా 5-0తోనే మంగోలియాకు చెందిన నమూన్ మోంఖోర్‌పై ఏకపక్ష విజయం సాధించింది. ఇక 70 కేజీల కేటగిరీలో అరుంధతి 4-1 తేడాతో ఉజ్బెకిస్తాన్ బాక్సర్ ఓయ్నా టోయిరోవాను చిత్తు చేసింది. టైటిల్ పోరులో ప్రీతి మూడు సార్లు వరల్డ్ చాంపియన్‌గా నిలిచిన హువాంగ్ సియావో వెన్(చైనీస్ తైపీ)ని ఎదుర్కోనుంది. నార్త్ కొరియాకు చెందిన ఉన్ గ్యోంగ్ వోన్‌తో ప్రియాతో, బకిత్ సెయిడిష్(కజకస్థాన్‌తో అరుంధతి తలపడనున్నారు.



KR TV క్రాంతి
బుధవారం 08 ఏప్రిల్ 2026
సినిమా న్యూస్
epaper.krtvnews.com

# 'జైలర్ 2'లో నలుగురు సూపర్ స్టార్స్



సినిమా ఇండస్ట్రీలో అప్పుడప్పుడే కనిపించే అద్భుత కాంబినేషన్లలో ఒకటిగా 'జైలర్ 2' నిలవబోతోంది. ఒకే సినిమాలో నలుగురు సూపర్ స్టార్స్ కలిసి నటించబోతున్నారన్న వార్త సినీ వర్గాల్లో భారీ చర్చకు దారితీస్తోంది. దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రం, ఇప్పటికే ఘన విజయాన్ని అందుకున్న జైలర్‌కి సీక్వెల్‌గా రూపొందుతోంది. మొదటి భాగంలో రజనీకాంత్ నటనతో పాటు శివ రాజ్ కుమార్ ప్రత్యేక పాత్ర సినిమాకు అదనపు హైప్ తెచ్చింది. ఈ సీక్వెల్‌లో రజనీకాంత్‌తో పాటు మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ , బాలీవుడ్ స్టార్ షారూఖ్ ఖాన్ , కన్నడ స్టార్ శివరాజ్ కుమార్ కలిసి కనిపించనున్నట్లు సమాచారం. ఈ స్థాయి కాంబినేషన్ ఒకే సినిమాలో రావడం చాలా అరుదు.

ప్రస్తుతం హైదరాబాద్‌లో ఈ సినిమా షూటింగ్ జోరుగా సాగుతోంది. ముఖ్యంగా షారుఖ్ ఖాన్ ఈ షెడ్యూల్‌లో పాల్గొంటున్నారని, ఆయనకు సంబంధించిన కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారని తెలుస్తోంది. ఇప్పటికే మోహన్‌లాల్‌పై కూడా కీలక సీన్స్ పూర్తి చేశారు. 'జైలర్ 2'ను హై వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిస్తున్నారు. నలుగురు సూపర్ స్టార్స్ ఉండటంతో భారీ యాక్షన్ సన్నివేశాలు, మాస్ ఎలిమెంట్స్ ప్రేక్షకులకు ప్రత్యేక అనుభూతిని అందించనున్నాయి. ఈ చిత్రానికి సంగీతాన్ని అనిరుధ్ రవిచందర్ అందిస్తున్నారు. సన్ పిక్చర్స్ సంస్థ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది.

'జైలర్' విజయంతో ఈ సీక్వెల్‌పై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. నలుగురు స్టార్ హీరోలు కలిసి నటించడంతో ఓపెనింగ్స్ రికార్డ్ స్థాయిలో ఉండే అవకాశముందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. ఈ సినిమాను 2026 ఆగస్టులో విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఈ మెగా మల్టీస్టారర్‌తో మరోసారి రజనీకాంత్ బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తారనే నమ్మకం అభిమానుల్లో కనిపిస్తోంది. , 'జైలర్ 2' కేవలం సినిమా మాత్రమే కాదు... ఇండియన్ సినిమాకు మరో కొత్త స్థాయి తీసుకెళ్లే ప్రాజెక్ట్‌గా నిలవనుంది.

# ఇప్పుడున్న జనరేషన్‌కు ఆయనే రోల్ మోడల్





ప్రస్తుతం సౌత్ ఇండియాలో మోస్ట్ బిజీ హీరోయిన్లలో ఐశ్వర్య రాజేష్ ఒకరు. గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలను ఎంచుకుంటూ ఈ అమ్మడు తనకంటూ ఒక ప్రత్యేక ఇమేజ్‌ను సొంతం చేసుకుంది. ఇటీవల వెంకటేష్ సరసన నటించిన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో భారీ హిట్ అందుకున్న ఈ ముద్దుగుమ్మ, ఇప్పుడు ఫుల్ ఫామ్‌లో ఉంది. ప్రస్తుతం తీరువీర్‌తో కలిసి 'ఓ సుకుమారి' అనే సినిమాలో నటిస్తూనే, చేతినిండా మరిన్ని ప్రాజెక్టులతో బిజీగా గడుపుతోంది. ఈ క్రమంలో.. తాజాగా, తమిళ స్టార్ హీరో తళపతి విజయ్ గురించి ఐశ్వర్య చేసిన కొన్ని కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నాయి. విజయ్ గురించి ఆమె మాట్లాడుతూ.. "విజయ్ సార్ ఎప్పుడూ ఎవరి గురించి తప్పుగా మాట్లాడరు. తన పని తాను చేసుకుంటూ వెళ్తుంటారు. కానీ బయట చాలామంది ఆయన గురించి నెగటివ్‌గా మాట్లాడుతుంటారు, విమర్శలు చేస్తుంటారు. అయినా సరే, ఆయన అవేమీ పట్టించుకోరు. తన పని మీద మాత్రమే దృష్టి పెడతారు" అని చెప్పుకొచ్చింది. విజయ్‌కి తన ఫ్యాన్స్ అంటే ఎంత ఇష్టమో ఐశ్వర్య వివరించింది. "ఆయనకు తన అభిమానులే ప్రపంచం. వారికి ఏది కావాలో, వారిని ఎలా సంతోషపెట్టాలో ఆయనకు బాగా తెలుసు. అందుకే ఎంతమంది ఎన్ని మాటలన్నా అవన్నీ భరిస్తూ ముందుకు సాగుతారు. నిజంగా ఈ కాలం యువతకు ఆయన ఒక గొప్ప రోల్ మోడల్" అని ఐశ్వర్య కొనియాడింది. విజయ్ ప్రస్తుతం రాజకీయాల్లోకి కూడా ఎంట్రీ ఇవ్వడంతో, ఐశ్వర్య చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్నాయి. ఒక స్టార్ హీరో అయి ఉండి, విమర్శలను పట్టించుకోకుండా తన లక్ష్యం వైపు సాగిపోవడం అందరికీ స్ఫూర్తినిస్తుందని ఆమె అభిప్రాయపడింది. ఐశ్వర్య రాజేష్ చేసిన ఈ వ్యాఖ్యలను విజయ్ అభిమానులు సోషల్ మీడియాలో విపరీతంగా షేర్ చేస్తున్నారు.

# ఇకపై ఒంటరిగానే



ఒకప్పుడు తనను ఐరెన్ లెగ్ అని వెక్కిరించిన నోళ్లతోనే.. తన టాలెంట్‌తో స్టార్ హీరోయిన్ అని అనిపించుకున్న భామ శృతి హాసన్. ఈ మధ్యకాలంలో సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ తనను విమర్శిస్తున్న వారికి తనదైన స్టైల్‌లో కౌంటర్లు ఇస్తూ వార్తల్లో నిలుస్తున్న శృతి, తాజాగా తన పర్సనల్ లైఫ్ గురించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఇండస్ట్రీని షేక్ చేస్తున్నాయి. ముఖ్యంగా తన ప్రేమ, బ్రేకప్స్ గురించి ఆమె ఓపెన్‌గా మాట్లాడటం నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. సాధారణంగా హీరోయిన్లు తమ రిలేషన్ షిప్స్ గురించి దాస్తుంటారు, కానీ శృతి మాత్రం ఓపెన్ అయి తన మనసులోని ఆవేదనను బయటపెట్టింది. "నా జీవితంలో ఇప్పటివరకు నేను ఆరుసార్లు ప్రేమలో పడ్డాను. కానీ ఆ ప్రతిసారీ నాకు మిగిలింది కేవలం గాయాలే. అందుకే ఇకపై ప్రేమ అనే పేరు ఎత్తకూడదని నిర్ణయించుకున్నాను.

ప్రస్తుతం నాకు ప్రశాంతత ముఖ్యం, అందుకే ఒంటరిగా ఉండాలని ఫిక్స్ అయ్యాను" అంటూ షాకింగ్ స్టేట్‌మెంట్ ఇచ్చింది. ఈ మాటలు విన్న ఆమె అభిమానులు ఒక్కసారిగా అవాక్కయ్యారు. ఆరు సార్లు మనసు ముక్కలవ్వడంతోనే ఆమె ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు కనిపిస్తోంది. పర్సనల్ లైఫ్‌లో ఎన్ని ఒడిదుడుకులు ఉన్నా, కెరీర్ విషయంలో మాత్రం శృతి ఫుల్ ఫామ్‌లో ఉంది. ప్రస్తుతం మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ సరసన 'ఆకాశంలో ఒక తార' అనే సినిమాలో నటిస్తోంది. పవన్ సాదినేని దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ ప్రాజెక్టును గీతా ఆర్ట్స్, స్వప్న సినిమా వంటి టాప్ బ్యానర్స్ సమర్పిస్తున్నాయి. శృతి నటనతో పాటు ఈ మూవీలో ఆమె పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా ఉండబోతుందని సమాచారం.

# త్రిష సినిమాలకు గుడ్ బై..!!

స్టార్ హీరోయిన్ త్రిష సినిమాలకు గుడ్ బై చెప్పనున్నట్లు గత కొద్ది రోజులుగా వార్తలు వస్తుండగా.. దీనిపై తాజాగా నటుడు, దర్శకుడు చిత్ర లక్ష్మణన్ షాకింగ్ కామెంట్స్ చేశాడు. సోషల్ మీడియాలో అకౌంట్ యూట్యూబ్ వేదికగా ఓ నెటిజన్ అడిగిన ప్రశ్నకు ఆయన స్పందిస్తూ.. 'త్రిష సినిమాలకు గుడ్ బై చెప్పనున్నారంటూ గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. ఈ విషయమై తెలిసిన నిర్మాతలను సంప్రదించగా.. ఇకపై ఆమె సినిమాల్లో కొనసాగాలని అనుకోవడం లేదని, వచ్చిన అవకాశాలు సైతం తిరస్కరిస్తున్నారు అని వారు తెలిపారు' అని ఆయన చెప్పుకొచ్చాడు. ప్రజెంట్ ఈ కామెంట్స్ నెట్టింట హాట్ టాపిక్‌గా మారడంతో.. ఫుల్ క్లారిటీ ఉంటేనే చిత్ర లక్ష్మణన్ ఇలాంటి కామెంట్స్ చేస్తారని.. కాబట్టి త్రిష సినిమాలకు గుడ్ బై చెప్పడం వాస్తవమే అని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు నెటిజన్లు. అయితే.. దీనిపై ఇప్పటి వరకు త్రిష టీమ్ నుంచి ఎలాంటి స్పందనైతే రాలేదు. మరి ఇందులో నిజం ఎంత ఉందో తెలియాల్సి ఉంది.



Printed, Published and owned by ---------------------, Printed at ---------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com